విశాలాంధ్ర దిన పత్రిక
చందా వివరాలు 16 పైసలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-80	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No: 75301

ఉదయం

★★★ Regd No: 203

విశాలాంధ్ర

గుణము లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు
నంజన్ గూడు పండుపొడి
అత్యుత్తమ ఆయుర్వేద ఔషధములు
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా ?

సంపుటి 23 సంచిక 248 | విజయవాడ 5-12-73 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

న్యూస్‌ప్రింట్, ఉక్కు సరఫరాలకు జెక్ అంగీకారం

ఇదిలోతరం

"పూర్వం నాజీలులెప్పుడూ నిందునా వుండేవి. నాలుగు పంచవర్షప్రణాళికల తరువాత ఇప్పుడు జేబులు కాళీగా వుంటున్నవి"

ఇండియా టుబాకో కంపెనీచే హోటళ్ళ నిర్మాణం

ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఢిల్లీ, ఆగ్రా, మద్రాసులలో హోటళ్ళను నెలకొల్పడానికి ఇండియా టుబాకో కంపెనీ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించిందని నేటిరాజ్యసభలో పినోదయాత్రల స్టేట్‌మంత్రి శ్రీమతి సరోజినీ పౌహిషి తెలియజేశారు.

ఆ కంపెనికి ఆర్థిక వనరులున్నాయని నిర్వహణ నైపుణ్యం వున్నదని ఆమె అన్నారు దేశంలో ప్రస్తుతమున్న హోటళ్ళ గ్రూపులతో సాంకేతిక సహకార ఒప్పందాలను ఆ కంపెనీ చేసుకుంటుందని ఆమె చెప్పారు

విదేశీ యాత్రికులకు హోటల్ సౌకర్యం కొరతగా నున్నందువలన హోటళ్ళ నిర్మాణానికి ప్రైవేటు పెట్టుబడిదార్లను ప్రోత్సహించడం జరుగుతున్నదని శ్రీమతి పౌహిషి తెలియ జేశారు.

ఇస్లామాబాద్‌కు భుట్టో తిరిగిరాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

కువాయిట్‌లో ఒకరోజు పర్యటన ముగించుకొని పాక్ ప్రధాని జె. ఏ. భుట్టో నిన్న రాత్రి ఇస్లామాబాద్‌కు తిరిగి వచ్చారని పాక్ రేడియో తెలిపింది

తన కువాయిట్ యాత్ర ఫలితంగా పాక్‌లో ఇస్లామిక్ దేశాల శిఖరాగ్ర సభను త్వరలో జరపడానికి నిర్ణయం జరిగిందని భుట్టో పత్రికలవారితో అన్నారు.

బంగ్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రారంభం

ఢాకా, డిసెంబరు 4

బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి

డిసెంబరు 9 వ తేదీవరకు జరిగే ఈ మహాసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 143 మంది ప్రతినిధులు హాజరయ్యారు భారత్, సోవియట్ యూనియన్, పోలెండ్, హంగరీల సౌహార్ద్ర ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరయ్యారు

బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మోనీసింగ్ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో సోషలిజం స్థాపనకు తమ పార్టీ నిర్విరామంగా కృషిని కొనసాగించగలదని ఉద్ఘాటించాడు

ముజిబ్ ప్రసంగం

ప్రారంభోత్సవ సభలో బంగ్లా ప్రధాని ముజిబుర్ రహమాన్ ప్రసంగిస్తూ అమెరికా ఫ్రాన్స్‌లతో స్నేహసంబంధాలను ఏర్పాటుచేసుకోవాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు అయితే ఇందు కోసం భారత సోవియట్‌లతో బంగ్లాదేశ్‌కుగల స్నేహసంబంధాలను పణంగా పెట్టడం జరగదని ఆయన స్పష్టీకరించాడు

అమెరికా, ఫ్రాన్సులతో స్నేహ సంబంధాలను నేను కోరుకుంటున్నాను అయితే కష్టకాలంలో నిజమైన మిత్రులుగా రుజువైన సోవియట్‌యూనియన్, భారత్‌లతోస్నేహాన్ని ఒదులుకోబోనని" ముజిబ్ ఉద్ఘాటించాడు

విముక్తి పోరాటం సందర్భంగా భారత దేశం అందించిన సహాయ సహకారాలను ప్రస్తావిస్తూ, బంగ్లాదేశ్‌కు అప్పుడు అందచేసిన సహాయం వల్ల భారత ఆర్థిక వ్యవస్థ యిప్పటికి అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నదని అన్నారు.

భారత పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చిన ఒక ప్రశ్నను పేర్కొంటూ, బంగ్లాదేశ్ శరణార్థుల నిమిత్తం భారత దేశం రు. 300 కోట్లు అప్పు చేసిందని చెప్పారు. ఆహారధాన్యాల కొరతను ఎదుర్కొంటూ కూడా భారతదేశం బంగ్లాదేశ్‌కు 8 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేసిందని చెప్పారు

బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, మత విద్వేషాలను రెచ్చగొట్టడమే ఈ ప్రచారం వెనుకగల ముఖ్య ఉద్దేశమని విమర్శించారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులను అణచివేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు

దేశంలో మతరహిత లౌకిక వ్యవస్థను స్థాపించడానికి కృషిచేయవలసిందిగా ముజిబ్ దేశ ప్రజలకు విజ్ఞప్తిచేశాడు

దేశంలో ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్య కాండను ప్రస్తావిస్తూ, కొంత మందిని బంధించడం ద్వారా విప్లవం సాధించబడదని అన్నారు.

కుకింగ్ గ్యాస్ కొత్త ఖాతాల నమోదుకు ఆంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

కొయాలీ మూనెబుద్ధి కర్మాగారంలో బొగ్గు పదార్థాల కొరత దృష్ట్యా ఇంటి వాడకానికి కుకింగ్ గ్యాస్‌ను కోరుతూ వచ్చే కొత్త ఖాతాదారులను నమోదు చేసుకోవద్దని ప్రభుత్వం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది

ఈ కొరత తాత్కాలికమేననీ, త్వరలో హామీమేరకు సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి లోక్‌సభలో ఈ విషయం తెలియజేస్తూ చెప్పారు.

హుసాక్, శ్రీమతి ఇందిరాగాంధీల తుదిదఫా చర్చలు

భారత-సోవియట్ ఒప్పందాల ధృవీకరణ

పొలిట్‌బ్యూరో, ప్రెసీడియంలచే

మాస్కో, డిసెంబరు 4

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ పర్యటన సందర్భంగా గతవారం భారత - సోవియట్ యూనియన్‌లు కుదుర్చుకున్న ఒప్పందాలను, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో, సుప్రీమ్ సోవియట్ ప్రెసీడియం, మంత్రి వర్గం నేడు ధృవీకరించాయని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది

బ్రెజ్నెవ్ పర్యటనకు భారత - సోవియట్ సంబంధాలు ఉన్నత స్థాయికి చేరుకున్నాయని ఈ సందర్భంగా విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నట్లు టాస్ వెల్లడించింది.

పూరీశంకరాచార్యను ప్రాసిక్యూట్ చేసేందుకు నిర్ణయం

మహారాష్ట్ర ప్రభుత్వంచే

నాగపూరు, డిసెంబరు 4

రాష్ట్రంలో వర్యటించిన సందర్భంగా వర్ణ వ్యవస్థను గురించి ప్రబోధించినందుకు పూరీ శంకరాచార్యను ప్రాసిక్యూట్ చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది మహారాష్ట్ర శాసనసభలో నేడు ముఖ్యమంత్రి శ్రీ వి. ఎ నాయక్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

శంకరాచార్య ప్రసంగాల తనిఖీ పూర్తయిందని ఆయన పై న్యాయశాస్త్ర రీత్యా తీర్పుతీసుకోడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ నాయక్ తెలిపారు

రైల్వే రెండవ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

రైల్వే ప్రమాదాల్లో నష్టపరిహారాన్ని రు 50 వేలకు పెంచడానికి నేడు రాజ్యసభ ఆమోదించింది

రైల్వే మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా ప్రతిపాదించిన ఇండియన్ రైల్వే రెండవ సవరణ బిల్లును రాజ్యసభ స్థూలంగా ఆమోదించింది.

రైల్వే ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలకు రాజకీయవేత్తలు దూరంగాఉండాలని నిండికేట్ పట్యూరు శ్రీ టి వి ఆనందన్ తర్కమును ప్రారంభిస్తూ వాదించాడు రైల్వే ఉద్యోగుల పనిని అంతరాయపేడుకున్న కాలం చెల్లిన పద్ధతులకు స్వస్తి చెప్పాలని ఆయన అన్నాడు

ఢిల్లీ - బాంగ్లా గాన్ మెయిల్‌ను దిల్లీ మరియు కలకత్తాల మధ్య నడిపించాలని ఎన్ పి. బర్లోబెనాన్ (కాంగ్రెస్) కోరాడు

దేశంలోని 21 వేల కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌లలోను మనుషుల్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశాడు.

హరిజన స్త్రీ అపహరణ

ఒంగోలు, డిసెంబరు 3

నిన్న 20 మంది దుండగులు నిన్న హరిజన స్త్రీని అపహరించుకొని వెళ్ళి, హామీద్‌పూర్ జిల్లాలోని మోదా పట్టణంలో ఒక ఇండస్ట్రియల్ కాలేజీ హాస్టల్‌లో మానభంగం చేశారని ఒక అధికార ప్రతినిధి నేడిక్కడ తెలిపారు

ఈ స్త్రీ బందాజిల్లాకు చెందినదనీ ఆమె హామీద్‌పూర్ జిల్లాలోని బందా గ్రామానికి రాగా, అక్కడ ఆమెను అపహరించుకు పోవడం జరిగిందనీ చెప్పారు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారత్‌లో త్రీవ్రతరంగానున్న న్యూస్‌ప్రింట్ కొరతను అధిగమించేందుకు న్యూస్‌ప్రింట్ సరఫరా చేయడానికి జెకొస్లావేకియా అంగీకరించింది.

వివిధరకాలైన పరిశ్రమలకు బాగా అవసరమైన ఉక్కునుకూడ సరఫరాచేయడానికి జెక్ అంగీకరించింది

ఉక్కు కర్మాగారాలకు కొన్ని విడి భాగాలను, త్రవ్వక కార్యక్రమానికి అవసరమైన పైపులు సరఫరా చేయడానికి కూడ జెకొస్లావేకియా అంగీకరించిందని అధికార వర్గాలు తెలిపాయి

జెకొస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీల మధ్య నేడు జరిగిన తుదిదఫా చర్చలలో సరఫరాల విషయమై ఒక అంగీకారానికి వచ్చారు

ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు పాల్గొన్న ఈ సమావేశంలో భారత్‌దేశంలో ముఖ్యమైన పారిశ్రామిక రంగాలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం జెకొస్లావేకియానుంచి లభ్యమవుతుందని స్పష్టంగాచెప్పడం జరిగింది.

రాష్ట్రపతిభవన్‌లో నేటి శిఖరాగ్రచర్చలు 90 నిముషాలపాటు జరిగాయి చర్చలలో శ్రీమతి ఇందిరాగాంధీకి విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ. పాయి, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ ప్రధాని కార్యదర్శి శ్రీ పి యన్ ధార్‌లు సహాయపడ్డారు

గుస్తావ్ హుసాక్‌కు ఉన్నతాధికారి ఫ్రాంటిక్, విదేశాంగ మంత్రి చాపెక్, ఇంధన పరిశ్రమ మంత్రి స్టైనర్, విదేశీవాణిజ్య మంత్రి బార్‌కాక్ సహాయపడ్డారు

అంతర్జాతీయ పరిస్థితి, ద్విపక్ష ఆర్థిక సంబంధాలను గురించి సమీక్షిస్తూ భారత శాంతియుత విధానాలవల్ల సంపూర్ణ అవగాహనను, సామీప్యతని హుసాక్ వ్యక్తంచేశారు చర్చలవల్ల కూడా ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు

ఉభయ దేశాల మధ్య సహకారం కొనసాగడానికి, నిర్దిష్టమైన మార్గాలలో ఎటిట్టి వంతం చేసుకొనడానికి అవకాశం ఉన్నదని హుసాక్ అన్నారు

ద్విపక్ష సంబంధాలను సమీక్షిస్తూ శాస్త్ర సాంకేతికతను, కళాకారులను, మేధావులను పెద్దగా మార్పిడి చేసుకోవాలని ఆయన తెలిపారు

గతంలో ఆర్థిక సహకార అభివృద్ధి జరిగిన పద్ధతి పట్ల ఉభయపక్షాలు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశాయి

5 వ ప్రణాళికకు రు 80 కోట్లుదాకా జెకొస్లావేకియా యిస్తుంది

రుణ అంశాలను భారత్ కోరిన విధంగా సులభతరం చేస్తారని భావించబడుతున్నది

హైదరాబాద్‌కు రాక నేడే

జెకొస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్ రేపు ఇక్కడనుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళతారు

భారత - జెకొస్లా మధ్య ఆర్థిక, వాణిజ్య సహకారానికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలుచేసిన అనంతరం ఆయన హైదరాబాద్‌కు బయలుదేరుతారు

తాలి వార్తలు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారత్-జెకొస్లావేకియాల మధ్య ఆర్థిక సహకారాన్ని విస్తృతపరచే విషయంపై జెక్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీల మధ్య తుదిదఫా చర్చలు నేటి వుదయం జరిగాయి

ఉభయ దేశాల నాయకుల మధ్య నిన్న రెండు దఫాలు చర్చలు జరిగాయి ఈ సందర్భంలో హరిరువురూ అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. నేటి సమావేశంలో త్రైపాక్షిక ఆర్థిక సహకారంపై చర్చలు జరిపారని తెలుస్తున్నది

1974 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సహకార ఒప్పందం వాణిజ్య ఒప్పందంపై రేపు సంతకాలు చేయవచ్చునని భావిస్తున్నారు

రెండు దేశాల నాయకులు కొంతసేపు సహాయపరిశీలన లేకుండా చర్చలు జరిపారు తరువాత రెండు దేశాల ప్రతినిధి వర్గాలు పాల్గొన్నాయి

భారతదేశం తరపున విదేశాంగశాఖ మంత్రి స్వరణ్‌సింగ్, విదేశాంగశాఖ కార్యదర్శి

మిగతా 2 వ పేజీలో

హైదరాబాద్‌లో సర్క్యులర్ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబరు 4

పరిశ్రమలకు మించి జనాభావున్న హైదరాబాద్ బెంగుళూరు, అహ్మదాబాద్, కాన్పూర్ వంటి నగరాలలో సర్క్యులర్ రైలును ప్రవేశపెట్టి సాంకేతిక, ఆర్థిక అవకాశాలపై సర్వే జరిపేందుకు రైల్వేశాఖ సిద్ధంగావుంది

రైల్వేశాఖామంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమాధానమిస్తూ ప్రణాళికసంహితకి రైల్వేశాఖసంసిద్ధతను తెలియచేయడం జరిగిందన్నారు రైల్వేశాఖ అధ్యయనం ప్రారంభించే ముందు నగరాలలో ట్రాఫిక్ సర్వేను ఆయా రాష్ట్రాల ట్రాఫిక్ విభాగాలు తయారు చేయవలసి వుంటుందన్నారు.

రు. 8351 కోట్ల రుణం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

1973 ఆగస్టు చివరినాటికి భారతదేశం విదేశాలకు చెల్లించవలసిన రుణాలు మొత్తం రు 8351 కోట్లమేరకు వుందని ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు

గత అయిదు సంవత్సరాలలో యీ రుణాలపై చెల్లించిన వడ్డీ వివరాలు క్రింది విధంగా వున్నాయని శ్రీ ఓ పి త్యాగి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

1968-69 లో రు. 1335కోట్లు, 1969-70 లో రు 144 కోట్లు, 1970 71లో రు 180 కోట్లు, 1971-72 లో రు 180 కోట్లు, 1972-73 లో రు 188 కోట్లు వడ్డీ రూపంలో చెల్లించడం జరిగిందని చెప్పారు

అసెంబ్లీకి మంత్రుల గైరుహాజరు

సభ వాయిదా

నాగపూర్, డిసెంబరు 4

సభలో క్యాబినెట్ హోదాగల మంత్రు లెవరూ లేకపోయిన మహారాష్ట్ర శాసనసభను స్పీకరు అయిదు నిమిషాలపాటు వాయిదా వేశారు

సావధాన తీర్మానాలను సంబంధించిన నోటీసులను స్పీకర్ తీసుకున్న వెంటనే, సభలో కాబినెట్ మంత్రు లెవరూ లేని విషయంపై ఏ డబ్లు. ఏ. పక్షుబ్రు శ్రీ కె యస్ దొండాలే పాయింట్ ఆఫ్ ఆర్డరును లేవనెత్తాడు

స్పీకర్ పాయింట్‌ఆఫ్ ఆర్డర్‌ను ఆమోదిస్తూ సభను అయిదునిమిషాలపాటు వాయిదా వేశారు.

బృహస్పతి పరిధిలోకి ప్రవేశించిన పయొనీర్-10

అమెరికాచే ప్రప్రథమంగా అణుశక్తి చోదిత అంతరిక్ష నౌక ప్రయోగం

కాలిఫోర్నియా, డిసెంబర్ 4

అమెరికా అంతరిక్షనౌక పయొనీర్-10 బృహస్పతి పరిధిలోకి సోమవారంనాడు ప్రవేశించింది. బృహస్పతి గ్రహానికి 1,49,000 కి. మీ. దూరంలో పరిభ్రమిస్తూ ఈ నౌక సమాచార సేకరణ కావిస్తూంది ఈ సమాచారం అధ్యయనంవల్ల బృహస్పతి గ్రహం గురించీ, సూర్యకుటుంబం పుట్టుకను గురించీ చాలా విషయాలు తెలుస్తాయి

ఇంతవరకూ అంగారకుడివరకూ మాత్రమే అంతరిక్ష నౌకలు వెళ్ళడం జరిగింది అంతరిక్ష నౌకలు ఇంతదూరం వెళ్ళడం ఇదే ప్రథమం

సూర్య కుటుంబంలో పెద్ద గ్రహమైన బృహస్పతి భూమికి 20 లక్షల కి మీ దూరంలో ఉంది భూమికి అన్నిటికంటే దూరంగా ఉన్న గ్రహం ఇదే.

ఇది ఒక నెలపాటు బృహస్పతి ప్రదక్షిణ కావించి సమాచార సేకరణ జరుపుతుంది.

బృహస్పతి గ్రహంలోని అణుధార్మిక మండలంలోకి పయొనీర్-10 ప్రవేశించినప్పుడు ఆ మండలంలో అసాధారణ శక్తి వల్ల, అణు ధూళిలోని అయాన్‌లు, ప్రోటాన్‌ల ప్రభావంవల్ల నౌకలోని అణుశక్తి సంబంధ కంట్రోలు ఏవో కొత్త ఆదేశాలను తీసుకున్నట్లు కొత్త కొత్త పనులు చేయడం మొదలు పెట్టిందని కాలిఫోర్నియాలోని అంతరిక్ష పరిశోధనా ఆయంలోని పరిశోధకులు తెలియజేస్తున్నారు

అణు ధూళి అజ్ఞ

ప్రోటాన్లు, ఆయాన్లు మొదలైన అణు ధూళి సంయోజక పదార్థాలద్వారా సంకేతాలు పంపుతాడు అణు ధూళిలో కూడా ఈ సంయోజక పదార్థాలు ఉండడంతో, అక్కడి పదార్థాలు అణుశక్తి చోదిత నౌక కంట్రోలుపైన పని చేయగలిగి ఉంటాయని పరిశోధకులు భావిస్తున్నారు

ఈ అణుశక్తి చోదిత నౌకలోకి శిమెరాలు కూడా అణుధూళి అజ్ఞ ప్రకారం పనుచు కోవటం ప్రారంభించాయని పరిశోధకులు తెలిపారు

ప్రప్రథమంగా సౌరమండలం అవలికి . .

బృహస్పతి పరిధిలోకి ప్రవేశించడం ద్వారా అణుశక్తి చోదిత అమెరికా నౌక పయొనీర్-10 సౌరమండలం పరిధిని ప్రప్రథమంగా దాటింది.

రు. 700 కోట్ల ఆస్తికి చేరుకున్న తాతా

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారతదేశంలోని పారిశ్రామిక కుటుంబాలలోకల్లా తాతా కుటుంబం అగ్రశ్రేణిలో నున్నదని తాతా కుటుంబపు ఆస్తులు రు 701 కోట్లకు చేరుకున్నాయని నేటి లోక్‌సభ ఎదుట కంపెనీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి ఉంచిన పత్రం తెలియజేసింది

గుప్త పెట్టుబడుల నిరోధక చట్టంలోని 28 వ సెక్షన్ క్రింద తాతా గ్రూపు క్రిందనున్న 21 సంస్థల ఆస్తులు రు. 701 కోట్లు ఉన్నాయి

1971 లో బిర్లా గ్రూపుకు ఉన్న 45 సంస్థల ఆస్తులు రు. 491 94 కోట్లు

23 పారిశ్రామిక సంస్థలు కలిగిన మహన్‌లాల్ గ్రూపుకు రు 231 87 కోట్ల ఆస్తులున్నాయి 13 సంస్థలు కలిగిన మార్టిన్ బర్న్ గ్రూపు ఆస్తులు రు. 168.12 కోట్లు.

హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం

8 మందితో అధ్యయన కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పేందుకు సిఫార్సులు చేయడానికిగాను విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డా జి కె అరక్కల అధ్యక్షతన 8 మందితో ఒక అధ్యయన బృందాన్ని కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నియమించారు.

"ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాజకీయ వత్తిళ్ళకారణానికి లోనైపోయిన ఆరు అంశాల పరిష్కారంలో భాగంగా హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతున్నారు.

ఈ కమిటీలో సభ్యులుగా శ్రీయుతులు ఎలీషబంద్ర, రషీదుల్లాఖాన్, పంతన్, పి శె ఆనంద్, పి శె మదన్, ఆర్ శె భద్రా, యస్ విద్యాసాగర్ ఉన్నారు శ్రీ విద్యాసాగర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు

విశ్వవిద్యాలయ స్వరూపం, దాని ప్రణాళిక, ఉద్దేశాలు లక్ష్యాలు, పరిధి, విద్యాస్వరూపం, విద్యాంగాలు బోధనాంశ, అడ్మిషన్, రిక్రూట్‌మెంటు విధానం తదితర అంశాలకు సంబంధించి సిఫార్సులు చేయవలసిందిగా ఈ కమిటీని కోరారు.

విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పడానికి అవసరమైన వ్యయం, ముఖ్యాంశాలు రూపొందించడానికి సంబంధించినంతవరకు ఈ కమిటీ పనిచేస్తుంది

ఒప్పందాలపై చర్చకు, ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెం

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్ యిటీవల అమలవచ్చిన సందర్భంగా ఆయనతో ఎలాంటి రహస్య చర్చలు జరపలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ అన్నారు

భారత్-సోవియట్ సంయుక్త ప్రకటన హర్షిస్తూ ఏర్పాటు చేసినసభ సందర్భాన్ని ఆయన ప్రసంగించారు.

సోవియట్‌తో చేసుకున్న ఒప్పందాలపై, సంయుక్త ప్రకటనపై చర్చలను కాదు ఆహ్వానిస్తున్నామనీ సోవియట్ మైత్రి సంబంధాలపై దాడిచేస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

బాక్ కాంగ్రెస్ అధ్యక్షుని హత్య

కలకత్తా సమీపంలో

కలకత్తా, డిసెంబరు 4

కలకత్తా దక్షిణ శివార్లలోని జాదవ్‌పూర్ రైలు లెవెల్ క్రాసింగ్ వద్ద కొంతమంది దుండగులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జితిన్‌రాయ్‌ని హత్య చేశారని పోలీసు వర్గాలు తెలియచేసాయి

ఆయన భార్య, కుమార్తెతోపాటు వస్తుండగా యీ సంఘటన జరిగిందని, దుండగులు ఆయన భార్యను కూడా గాయపరిచారని వారు తెలియ చేశారు

చుట్టుగుంట వద్ద సిటీబస్ ప్రమాదం

విజయవాడ, డిసెంబరు

విజయవాడలో, ఏలూరురోడ్డుమీద చుట్టుగుంట సమీపంలో నేటి మధ్యాహ్నం 3 గంటలు అవ్వడం 11 వ నెంబరు సిటీబస్సు పైకి దూసుకెళుతున్న 18 సంవత్సరాల యువకుడు శ్రీ కొన్నది

ప్రమాదానికి గురైన మారుతీనగర్‌లో వుంటున్న నాగేశ్వరరావు 'ఆటో కుర్రవాడు పైలరింగ్ నేర్చుకుంటున్నాడు. అస్పత్రిలోచేర్చబడిన అతని పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలియవచ్చింది (పి.యు)

కల్తీల వలన 1050 మంది మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఈ యేడాది దేశంలో 1050 మందిని కల్తీ వ్యాపారులు చంపివేశారని భారత వినియోదార్ల మండలి జరిపిన సర్వేలో వెల్లడైంది

ఆహార, ఇతర పదార్థాల కల్తీవలన విషాహారం భుజించినకేసులు 4087 అందులో 3024 మంది వలీవంగా ఉన్నారు

పశ్చిమ బెంగాల్‌లో గత యేడాది 1050 మృతిచెందగా ఈ యేడాది 238 మంది మృతిచెందారు ఒరిస్సాలో 150 మంది, జమ్మూ 120 మంది, ఉత్తర ప్రదేశ్‌లో 109 మంది కాశ్మీర్‌లోయలోలో 100గురు మృతిచెందారు

కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ మంత్రి శ్రీ ఎ కె కిస్కూ పరిశీలనలో యీ సర్వే జరిగింది

విషాహారం భుజించి మృతి చెందినవారి సంఖ్య కేరళలో తక్కువ తమిళనాడులో 11 మంది, కేరళలో 11 మంది మృతి చెందారు.

సారాయి కల్తీవలన 60 శాతం ఆహార పదార్థాలలో, నూనెలలో కల్తీవలన 10శాతం, మిగతాబాధ పల్లని పారీదూలు, బస్త్రాలు

(మిగతా 2 వ పేజీలో)

గరుకు గడ్డాలకు
మెత్తన వారాల
తరబడి పదును
ZENITH
ధర 20 పైసలు*
*పన్నులు కాకుండా

విశాలాంధ్ర

1973 డిసెంబరు 5 బుధవారం

పాకిస్తాన్ పరిణామాలు

"బెలూచి గాంధి"గా ప్రసిద్ధికెక్కిన నేషనల్ అవామీ పార్టీ నాయకుడు అబ్దుల్ సమాద్‌ఖాన్‌ను హంతకులు పొట్టన పెట్టుకున్నారు కొద్దిరోజుల క్రితమే నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్‌పై హత్యా ప్రయత్నం జరగటం, నెంట్రుకవాసిలో ప్రమాదం తప్పడం జరిగింది అంతకు ముందు మరొక ప్రతిపక్ష పార్టీయైన తెహరీక్ ఇ ఖ్విక్రిర్ పార్టీ నాయకుడు, మాజీ వైమానికదళాధిపతి అఫ్జల్ ఖాన్‌ను పంజాబ్ రాష్ట్రంలో గృహనిర్బంధంచేసి అర్ధసైనిక పోలీసులు దారుణంగా కొట్టారు యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు అమీన్ ఫకీర్‌ను జైల్లో చిత్రహింసలు పెట్టి చంపారు సింధు రాష్ట్రంలో ప్రముఖరాజకీయ నాయకుడు జి యం సయ్యద్‌పై బాంబులతో దుండగీడులు దాడులు జరిపారు

పాకిస్తాన్‌లో ప్రతిపక్ష రాజకీయపార్టీల నాయకులపైన జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాప్రయత్నాలు యిలా ఎన్నింటినైనా పేర్కొనవచ్చు ముఖ్యంగా "బెలూచిగాంధి" ఆనాటి జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు మహాత్మాగాంధి సహచరుడుగా సుదీర్ఘకాలం కఠోర జైలు జీవితం గడిపారు చివరకు యింతటి దారుణహత్యకు ఆయన బలికావటం పాకిస్తాన్ అంతర్గత-రాజకీయ పరిణామాలు ఎంతగా దిగజారుతున్నవో, ప్రజాస్వామ్యసూత్రాలు, ఎలా మంటగలిసి పోతున్నవో తెలుసుకునేందుకు యింతకంటే నిదర్శనం ఏమికావాలి?

నియంత యాహ్యాఖాన్ పోయి భుట్టో వచ్చినందుకు, సైనికపాలన స్థానే పౌర పరిపాలన ఏర్పడినందుకు ఆనాడు హర్షం వ్యక్తమయింది కాని భుట్టో అనుసరిస్తున్న పంథా ఆశించిన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి ఉపకరించకపోగా, పాకిస్తాన్ సైనికమురా చెప్పుచేతలకు, అదుపు ఆజ్ఞలకు అనుసంధించబడినదిగా తయారయింది అమెరికా, చైనా వాయిద్యాలకు సరిగమలు పాడుతున్నది వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోను, బెలూచిస్తాన్‌లోనూ ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలను — నేషనల్ అవామీపార్టీ, జమాయత్-ఉల్-ఉలేమా-ఇస్లాం మిశ్రమ ప్రభుత్వాలను—నిరంకుశంగా భుట్టో రద్దు చేయటంతో ఆ రాష్ట్రాలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమయింది దాని ప్రభావం ఇతర రాష్ట్రాలపైనా పడింది. భుట్టోచేసిన వాగ్దానాలను అమలు పరచటంలో విఫలమయ్యాడు ప్రజల జీవన పరిస్థితులు మరింత దిగజార నారంభించాయి. తన ఆధిపత్యాన్ని కాపాడుకొనేందుకు మెజారిటీని పొందేందుకు భుట్టో అవలంబించని నీచమార్గమంటూ లేదు ప్రతిపక్ష రాజకీయ నాయకులను అనేక ప్రలోభాలకు గురిచేసే యత్నంద్వారా ప్రతిపక్షాలను దెబ్బ తీయటం, అది సాధ్యపడకపోతే హత్యా ప్రయత్నాలు సాగించడం నిత్య కృత్యమయింది ఇవన్నీ తిరిగి ఆయన పార్టీకే ఎదురవటంతో, పార్టీలో అంతర్గత కల్లోలం తీవ్రస్థాయికి చేరుకొంది

మొన్న పాకిస్తాన్ ప్రభుత్వం కొత్త ఆర్డినెన్సు జారీ చేసింది. దేశ సమగ్రతకు ఏ సంస్థ భంగం కలిగిస్తున్నట్లు ప్రభుత్వం భావించినా దానిని నిషేధించేందుకు ఈ చట్టం ఉద్దేశించబడింది. దీని లక్ష్యం యేమిటో స్పష్టమే ముఖ్యంగా నేషనల్ అవామీ పార్టీని దెబ్బ తీయటం భుట్టో పథకం బెలూచిస్తాన్‌లో వున్న జనాభాకు సమానంగా సైన్యాన్ని భుట్టో సమీకరించాడు ఆహార పదార్థాల సరఫరాను నిలిపివేశాడు బెలూచిస్థాన్ నిర్బంధ శిబిరంగా మారిందా అన్న సందేహం కిల్లుతున్నది

పాకిస్తాన్ అంతర్గత పరిణామాలపైన, భుట్టో విధానాల పట్ల ఖాన్ అబ్దుల్ వలీఖాన్, అబ్దుస్ సమద్ ఖాన్‌ల మధ్య కొన్ని విభేదాలు తలెత్తాయి ఏది ఏమైనాఇలాంటి దారుణహత్యలు జరగటం, రాజకీయ నాయకులజీవితాలకు భద్రత లేకపోవటం, ప్రజాస్వామిక పద్ధతులలో ఎన్నుకోబడిన ప్రభుత్వాలను రద్దు చేయటం, సైన్యాన్ని ప్రయోగించి ప్రజలను అణచటం పాకిస్తాన్ సమగ్రతకే క్షేమకరంకాదు

గుత్త కుటుంబాలనుంచి పత్రికలకు విముక్తి

రాజ్యసభలో పలువురు సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 3

దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే గుత్త కుటుంబాల కబంధహస్తాలనుంచి పత్రికలను విముక్తి చేయవలసిన అవసరం వున్నదని నేడు రాజ్యసభలో పెక్కుమంది సభ్యులు డిమాండ్ చేశారు

ప్రభుత్వ పట్టునుంచి మాత్రమే పత్రికలను విముక్తి చేయాలని వారన్నారు

ప్రెస్ కౌన్సిల్ చట్టం సవరణ బిల్లుపై చర్చలోపాల్గొంటూ వారు పై విధంగాకోరారు

ఈ 1974 జూన్ 30 వరకు ప్రెస్ కౌన్సిల్ కాలపరిమితిని పొడిగించడానికి ఈ బిల్లును ప్రవేశ పెట్టారు వచ్చేసారి ఎన్నికలు చేయబోయే కౌన్సిల్‌లో పత్రికా యజమానులతో వాటిలాగా వ్యవహరించే చిట్టగొయగు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించాలని శ్రీ హెచ్ డి మాలవ్యా (కాం)కోరారు పత్రికా యాజమాన్య విశేష క్రీకరణ బిల్లును ప్రభుత్వం త్వరగా ప్రవేశ పెట్టాలఖ్అయన డిమాండ్ చేశారు

జర్నలిస్టుల నేషనల్ యూనియన్‌పై తుజమామల ప్రాపుతో బతుకుతున్న సంస్థగా కొంతమంది సభ్యులు విమర్శించినందుకు తాను "విచారిస్తున్నా"నని స్వతంత్రసభ్యులు శ్రీ లోకనాథ్‌మిశ్రా వాపోయారు.

అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 'ఒక రాజకీయ పార్టీ' అజ్ఞలను అనుసరించి వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు

శ్రీయుతులు మాత్యూ కురియన్ (మా) శ్రీమతి లక్ష్మీకుమారి చందావత్ (కాం) డి సేనాగ్రి (జన) సవరకుమార్ రాజోరియా (కమ్యూ) బి పి, తివారి (కాం) టి ఎన్ సింగ్ (సిండి) ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు

బొంబాయిలో నర్సుల సమ్మె

బొంబాయి, డిసెంబరు 3

భద్రతా ఏర్పాట్లు "తగినంతగా" లేకపోవటానికి నిరసనగా నేడు బొంబాయి కె. ఇ యం ఆస్పత్రిలోని 700 మంది నర్సులు సమ్మె చేశారు.

మంగళగిరిలో 400 మంది చేనేత కార్మికుల ప్రదర్శన

రు. 2 కూలిపెంపు

మంగళగిరి, డిసెంబరు 3

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చేందుకుగాను నిన్న మంగళగిరిలో 400 మంది చేనేత కార్మికులు ప్రదర్శన జరిపారు

ప్రదర్శనకు ఎర్రగడ్డ చేనేత కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ విజ్రా రామకృష్ణ, కార్యదర్శి శ్రీచిమ్మన నాగభూషణం, కార్యవర్గ సభ్యులు శ్రీ గుబమంచి వెంకట కోటేశ్వరరావు నాయకత్వం వహించారు

నూలు మిల్లులను జాతీయం చేయాలని, ప్రతి దరిలో కనుగుణంగా నూలు ధరలను స్థిరీకరించాలని, ప్రతి చేనేత కార్మికునికి నెలకు రు 200 కనీస ఆదాయం వచ్చేటట్లు కనీస వేతన చట్టం చేయాలని, సహకార రంగం ఐయిదున్న చేనేత కార్మికులకు గృహనిర్మాణ పథకాలు అమలు జరపాలని, మూడు చీరెల వచ్చినికి నాలుగు రూపాయల కూలి పెంచాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు

పై కోర్కెలతో కూడిన ఒక మెమొరాండాన్ని ప్రదర్శకులు డిప్యూటీ కలెక్టర్‌కు సమర్పించారు ప్రదర్శనలు తరువాత మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్దకు వచ్చి, అసోసియేషన్ అధ్యక్షుణ్ణి కలుసుకొని మూడు చీరెల వచ్చినికి నాలుగు రూపాయలు కూలి పెంచాలని, చేనేత కార్మికుల మజూరి నిర్ణయించే బాధ్యత మాస్టర్ వీవర్స్ అసోసియేషన్‌కే వుండాలని కోరుతూ మెమొరాండం యిచ్చారు

మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మునగాల మంగయ్య ప్రస్తుతం పరిశ్రమ ఇబ్బందుల నెదుర్కొంటున్న దృష్ట్యా రెండు రూపాయల కంటే కూలి పెంచటం సాధ్యంకాదని, పరిస్థితులు తక్కువైతే జనవరిలో మరికొంత కూలి పెంచే విషయాన్ని పరిశీలిస్తామని అన్నారు ఈ రోజు నుండి మూడు చీరెల వచ్చినికి రెండు రూపాయలు కూలి పెంచి ఇస్తున్నారు

నూలు ధరలు, చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇతరసమస్యల గురించి చేనేత కార్మిక సంఘం తరపున ప్రదాని శ్రీమతి గాంధికి ఒక మెమొరాండం పంపారు

ప్రదర్శనకుముందు జరిగిన సభలో శ్రీ చిమ్మన నాగభూషణం ప్రసంగించారు

విశ్వశాంతికి దారితీసే సామరస్య వాతావరణం

గుస్తావ్ హుసాక్, శ్రీమతి గాంధీ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 3

సామరస్య వాతావరణ సృష్టికి కొనసాగుతున్న కృషి పట్ల హర్షం తెలుపుతూ ప్రస్తుతం నెలకొంటున్న సామరస్య వాతావరణమూ అందుకు కొనసాగుతున్న కృషీ విశ్వశాంతికి, ప్రపంచ నిరాయుధీకరణకు దారితీయగలదన్న ఆశాభావాన్ని భారత ప్రధాని శ్రీమతి గాంధీ, జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్‌లు నేడిక్కడ వ్యక్తం చేశారు

నేటి ఉదయం న్యూఢిల్లీ వచ్చిన హుసాక్ గౌరవార్థం నేటిరాత్రి శ్రీమతి గాంధీ విందు ఏర్పాటుచేశారు విందు సందర్భంగా ప్రసంగిస్తూ వారుభయులూ పై విధంగా ఆశాభావం వెలిబుచ్చారు

సామరస్య వాతావరణం ఏ ఒక్క ఖండానికో, ప్రాంతానికో మాత్రమే పరిమితం కారాదని దానిని అన్నిదేశాలకు విస్తరింపచేయాలని శ్రీమతి గాంధీ అన్నారు

విశ్వశాంతి పురోగతులకు అడ్డంకంగా నిల్చిన అభివృద్ధినిరోధక శక్తులు ప్రమాదాన్ని శ్రీమతి గాంధీ ఆయన దృష్టికి తెచ్చారు

తర్వాత ఉభయ దేశాలమధ్య దినదినమూ పెంపొందుతున్న ఆర్థికసహకార సంబంధాల గురించి వారుభయులు మాట్లాడారు

ఆర్థిక రంగంలో ఉభయ దేశాల మధ్య దీర్ఘకాల సమన్వయ సహకార సంబంధాలను పెంపొందించుకోవాలని హుసాక్ సూచించారు

తన పర్యటన సందర్భంగా కుదుర్చుకొనబోయే మూడవ ఆర్థిక ఒప్పందం ప్రముఖ పాత్ర నిర్వర్తిస్తుందని తెలిపారు

ఉభయ దేశాలమధ్య మరింత విస్తృత ప్రాతిపదికపై సాంస్కృతిక సంబంధాల మార్పిడిని జరుపుకోవాలని, అది మైత్రీ సంబంధాలను మరింత పటిష్టం చేస్తుందని హుసాక్ ప్రతిపాదించారు

అంతకుముందు ప్రధాని శ్రీమతి గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశాలమధ్య ఆర్థిక వ్యత్యాసాలను తొలగించాలని, అభివృద్ధిచెందిన దేశాలమధ్య సైనిక, ఆర్థిక ఘర్షణలను నిర్మూలించడం మాత్రమే చాలదని అన్నారు

ప్రపంచంలో ఎన్నో శాంతి నెలకొనాలంటే దేశాలమధ్యఆర్థిక వ్యత్యాసాన్ని దారిద్ర్యాన్ని తొలగించాలనియిందుకుని స్వతంత్ర విధిలో అంతర్జాతీయ సహకారం అవసరమని అమె అన్నారు

అన్ని సోషలిస్టు దేశాలు, సామ్రాజ్యవాద వ్యతిరేక దేశాలు జాతీయ విముక్తి, ప్రగతిశీల శక్తులు సుస్థిరశాంతి నెలకొల్పడానికి, సర్వవిధ సామ్రాజ్యవాద రూపాలనూ వలసవాద రూపాలను రూపుమాపడానికి చేస్తున్న కృషికి ప్రపంచ ప్రజల తోడ్పాటు ఇతోధికంగా లభిస్తున్నదని గుస్తావ్‌హుసాక్ ఉద్ఘాటించారు

సంబ్బారెడ్డి ప్రకటనపై ఖండన

హైదరాబాద్, డిసెంబరు 3

ఆంధ్రా కాంగ్రెస్ కార్యాచరణ సమితి తరపున శ్రీ వి సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి పదవికి ఆంధ్రా కాంగ్రెస్ కార్యాచరణ సమితి తరపున శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని సూచనప్రాయంగా ప్రతిపాదించటం పట్ల కార్యాచరణ సమితికి చెందిన నలుగురు ప్రముఖులు నేడిక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు

శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ 48 మంది కార్యాచరణ సమితికి చెందిన లెజిస్లేటర్లు కేంద్ర నాయకులకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. దీనిని శ్రీ సుబ్బారెడ్డి వ్యతిరేకించారు

ఈ సంయుక్త ప్రకటనపై శ్రీయుతులు వసంత నాగేశ్వరరావు, పీటర్‌పాల్, వల్లా వెంకటరావు వంతం విద్యనాథలింగం సంతకాలు చేశారు

శ్రీ వెంగళరావుకుగల బలం 'ఆంధ్రప్రదేశ్‌లోని మూడు గుత్త సంస్థలు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచటం మాత్రమే' అని వారు పేర్కొన్నారు

ఆంధ్రా కాంగ్రెస్ కార్యాచరణ సమితి పేరునరాష్ట్రంలోని గుత్త సంస్థలు వినియోగించుకోవటాన్ని తుదకంటా వ్యతిరేకిస్తామని వారా ప్రకటనలో పేర్కొన్నారు

పట్నూత్ర పథకాన్ని ఆమోదించటంతో పహజంగానే కార్యాచరణ కమిటీ కాలం చెల్లిపోయింది కార్యాచరణ సమితిని శ్రీ సుబ్బారెడ్డిగాని, మరెవరైనగాని నాయకత్వ సమస్యపై వినియోగించుకోవటానికి అనుమతింప బోమని వారు చెప్పారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి వి నరసింహారావు అనుచరుల మధ్య ఒక ఒప్పందం కుదరలేదని, అయితే నాయకత్వ సమస్యపై వారు ఒకే అభిప్రాయాలను కలిగి వున్నారని వారు చెప్పారు

శ్రీ వెంగళరావుకు 40 మంది లెజిస్లేటర్ల మద్దతు?

హైదరాబాద్ డిసెంబరు 3

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ నాయకత్వ పదవికి శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ నిన్న ఒక మెమొరాండంపై సంతకాలు చేసిన 40 మంది లెజిస్లేటర్లు నేడు శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వానికి మద్దతును ప్రకటించినట్లు నేడిక్కడ తెలియ వచ్చింది

ఈ విషయాన్ని తెలుపుతూ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి ఒక పార్లమెంటు సభ్యునిద్వారా లేఖను పంపినట్లు ప్రకటించబడింది

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి వి నరసింహారావు గ్రూపులకు చెందినవారు యీ లేఖపై సంతకాలు చేసినవారిలో వున్నట్లు చెప్పబడింది

మరి కొంతమంది లెజిస్లేటర్లు శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించగలరని ఆయన అనుచరులు భావిస్తున్నారు

మెమొరాండంపై సంతకాలు చేసినవారిలో కొంతమంది నిన్న కేంద్ర నాయకులు ఢిల్లీ వెళ్ళబోయేముందుగా కలుసుకొని తమ వైఖరిలో వచ్చిన మార్పును వివరించినట్లు కూడా చెప్పబడుతున్నది

నాయకుని పదవిపై శ్రీమతి గాంధీ తన నిర్ణయాన్ని 6 లేక 7 రోజులో ప్రకటించగలరని భావించబడుతోంది

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి నరసింహారావుల అనుచరులు శ్రీవెంగళరావుఅభ్యర్థిత్వానికి తమ వ్యతిరేకతను ప్రధాని శ్రీమతి గాంధి పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తుండగా, శ్రీ వెంగళరావు నాయకునిగా నిల్చయించ బడగలరని ఆయన అనుచరులు భావిస్తున్నారు

ఐ రా.స, డిసెంబర్ 4

ఐ రా.స యొక్క తరణార్థం హైదరాబాద్ మేయర్ ప్రెస్ అండ్రిడ్రీ ఆగాబాన్ మరో ఏ సంవత్సరాలపాటు నియమించ బడ్డారు

నూజివీడు 4వ తరగతి ఉద్యోగుల నాయకుని ప్రకటన

విజయవాడ, డిసెంబరు 2

వచ్చిన కృష్ణాజిల్లాలోని తాలూకా, డిపోల వార్షిక తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు సమావేశమై యీ క్రింది తీర్మానం చేశారని నూజివీడు వార్షిక తరగతి ఉద్యోగుల అసోసియేషన్‌కు చెందిన శ్రీ వి సత్యనారాయణ ఒక పత్రికా ప్రకటన చేశారు

గత నెల 21 న వచ్చిన కృష్ణాజిల్లా ఎన్నికలలో సంఘ నిబంధనావళి ప్రకారం సభ్యత్వం చెల్లించిన సభ్యులు తీసుకువచ్చిన నవరణలు త్రోసి పుచ్చి నూతన నిబంధనకు వ్యతిరేకంగా సభ్యత్వం చెల్లించని సభ్యులతో మూకుమ్మడిగా ఏకపక్షంగా ఎన్నికలు జరిగాయి గన్నవరం, నందిగామ, నూజివీడు,తిరువూరు తాలూకాలు,కంకిపాడు, విస్సన్నపేట, మైలవరం ఉయ్యూరు డిపోల సభ్యులందరమూ కలసి ఈ ఎన్నికలను నిరాకరించాము ఇందుకు అసమ్మతిని తెలియజేయుచూ, మినిట్ పుస్తకంలో సంతకాలు చేయుటకు నిరాకరించామో అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

నూనెశుద్ధి లక్ష్యాల పునః పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

క్రూడ్ ఆయిల్‌ధర విపరీతంగా పెరుగుతున్నందున, అయిదవ పంచవర్ష ప్రణాళిక తాత్కాలికంగా నిర్ణయించిన నూనె శుద్ధి లక్ష్యాలను పెట్రోలియం ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించేవిషయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలిస్తున్నట్లు నేడు లోక్ సభకు తెలియచేయబడింది

హల్దియా నూనె శుద్ధి కర్మాగారాన్ని అయిదవ ప్రణాళికలో 20 లక్షల టన్నులకు విస్తరించాలని నూనెశుద్ధి వ్యవహారాల విభాగం సూచించిందని, అయితే పైన పేర్కొన్న పరిస్థితి దృష్ట్యా ఈ విషయంలో యింకా ఎలాంటి నిర్ణయం చేయలేదని ప్రభుత్వం తెలిపింది 1974 నాటికి హల్దియా నూనెశుద్ధి కర్మాగారం పూర్తి అవుతుందని తెలియజేయబడింది

యాత్రికుల సౌకర్యాలు

అయిదవ పంచవర్ష ప్రణాళికలో బాలుగ్ స్టాల్లు లేదా అయిదు స్టాల్లు హోటళ్ళను నిర్మించాలన్న ప్రతిపాదన లేదని వినోద యాత్రా శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి పరోమిని మహిషి నేడు రాజ్యసభలో తెలియచేశారు

స్వల్పాదాయ వర్గాలు, మధ్య తరగతి ఆదాయ వర్గాల యాత్రికులకు సౌకర్యాలను పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు

భద్రత లేని రైలు ప్రయాణాలు

లోక్‌సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

రైల్వే ప్రయాణీకులకు భద్రత లేకుండా పోయిందని, దొంగతనాలు, దాడులు పెరుగుతున్నాయని నేడు లోక్‌సభలో ఉభయపక్షాలకు చెందిన సభ్యులు ఆందోళన వ్యక్తం చేసి, ప్రభుత్వం ఎక్కడైన చర్యలు తీసుకోవాలని కోరారు

సభ్యుల ప్రశ్నలకు రైల్వేమంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా సమాధానం చెబుతూ రైల్వే యంత్రాంగం చేయగలిగినదంతా చేస్తూనే వున్నదని, ప్రధానమైన రైళ్ళలో సాయుధ పోలీసుల కావలా పెట్టబడిందని, అయితే సూటికి నూరుపాళ్ల భద్రత కలుగ చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఇందుకు సంబంధమున్న అందరి సహకారం కావాల్సివుందని అయన అన్నారు

ప్రస్తుతంవున్న 14 వేల రైల్వే పోలీసులను 43 వేలకు పెంచాలనే ఎత్తిపాదన వుందని, అయితే ఆర్థిక వనరుల కొరత దృష్ట్యా ఆచరణలో సాధ్యంగాదేదనిన్నారు

రైళ్ళలో ప్రయాణం చేస్తుండగా తమను దోచుకొన్నారని ఇద్దరు సభ్యులు తెలిపారు.

ప్రయాణీకులు నిద్రిందుతుండగా, కావలా వున్న రైల్వే పోలీసులే దొంగతనాలను ప్రోత్సహిస్తున్నారని మరొక సభ్యుడు ఆరోపించారు

మంత్రి శ్రీ మిశ్రా మాట్లాడుతూ రైల్వేప్రయాణాలమీద ప్రజలకు విశ్వాసం పోకూడనిమాట నిజమే నేను ఎల్లాంటిహామీ ఇవ్వలేను. ఈ పరిస్థితి విదారకరమైంది మా బాధ్యతలను విస్మరించే ప్రయత్నం కాదు అన్నారు.

ఈమధ్యనలు ఎక్కువగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రీజియన్‌లో జరుగుతున్నాయని అయన తెలిపారు

రైల్వే వినియోగదారులకు నష్టపరిహారం తగ్గుదల

రైల్వే వినియోగదారులకు చెల్లించిన

(మిగతా 3 వ పేజీలో)

అంగీకారం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ కేవల్‌సింగ్, కార్మికుల మంత్రి శ్రీ టి ఎ పాయిలు చర్చలో పాల్గొన్నారు.

జెక్ తరపున విదేశ వాణిజ్యశాఖ మంత్రి, విదేశాంగ శాఖ ఇంజనీరింగ్‌శాఖల మంత్రులు పాల్గొన్నారు

గిరి,హుసాక్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్ నేడు రాష్ట్రపతి శ్రీ వి వి గిరిని కలుసుకున్నారు.

రాష్ట్రపతి భవనంలోని 'మార్నింగ్ రూమ్' లో వారిరువురి మధ్య 30 నిమిషాల పాటు చర్చలు జరిగాయి భారత్-జెకోస్లావేకియాల మధ్య విస్తృతమౌతున్న స్నేహం, వాణిజ్య సంబంధాలను గురించి వారిరువురు చర్చించారని తెలుస్తున్నది.

హుసాక్‌తోపాటు జెక్ విదేశ వాణిజ్యశాఖ మంత్రి, విదేశాంగ మంత్రి, ఇంజనీరింగ్ మంత్రి చర్చలలో పాల్గొన్నారు

స్వరణ్‌సింగ్ భేటీ

రాష్ట్రపతి భవన్‌లో గుస్తావ్ హుసాక్‌ను విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ఉదయం కలుసుకున్నారు వారిరువురు 25 నిమిషాలపాటు ఉభయ దేశాల సంబంధాలు, అంతర్జాతీయ పరిస్థితిపై చర్చించారు

జెక్ మంత్రులతో శ్రీ చావన్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

జెకోస్లావేకియా ఉప ప్రధాని జిండ్రిక్ కార్కిక్, విదేశ వాణిజ్య శాఖ మంత్రి అండ్రీజ్ బార్కాక్ నేడు పార్లమెంటు భవనంలో ఆర్థికమంత్రి శ్రీ వై బి.చావన్‌ను కలుసుకొన్నారు.

భారతదేశ 5 వ పంచవర్ష ప్రణాళిక అభివృద్ధికి సంబంధించిన విషయంపై వారు చర్చలు జరిపారు

ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ యం జె కౌర్ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆడిషనల్ కార్యదర్శి శ్రీ యం. నరసింహం చర్చల్లో శ్రీ చావన్‌కు సహాయం చేశారు

30 నిమిషాలసేపు జరిగిన చర్చల్లో దేశ ఆర్థిక సాధారణ పరిస్థితి 5 వ ప్రణాళికలో నిర్దేశించిన నూతన లక్ష్యాలను గురించి శ్రీ చావన్ జెక్ మంత్రులకు వివరించారు.

మృతి

(1 వ పేజీ తరువాయి)

అతో కర్తీపలన మృతిచెందాడు

టూత్‌పేస్టుమంచి గర్భ నిరోధక గాడనాల వరకు ప్రతిఒక్కదానిలో కర్తీ ఉన్నదని ఆ సర్వే పేర్కొన్నదని ఒక పత్రికా ప్రకటన తెలియజేసింది

ఈ రోజులలో కర్తీలేని ఆహారపదార్థం ఉన్నదని తలంచడానికి కూడా వీలులేకుండా ఉన్నది టీలో నల్లటి కాడల కర్తీ, సెంట్రులో వృక్ష సంబంధమైన కొవ్వు కర్తీ, జామ్స్ జెలాల్లో డీజిల్ కర్తీ, కారప్పొడిలో రంపపు పొట్టు కర్తీ ఉన్నదని ఆ సర్వే తెలిపింది.

నేపాల్ నిర్ణయంపై ద్విపక్ష చర్చలు

రాజ్యసభలో వాణిజ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఎగుమతి దిగుమతి వాణిజ్యాన్ని విదేశ కంపెనీలు చేయటాన్ని నేపాల్ ప్రభుత్వం నిషేధించటంవల్ల ఏర్పడ్డ సమస్యలపై భారత్-నేపాల్ చర్చలు జరుపుకోవచ్చును

నేపాల్ ప్రభుత్వం నిషేధించిన కంపెనీలలో భారత్ చెందినవి ఎక్కువగా వున్నాయి

కాంగ్రెసుసభ్యులు శ్రీ హెచ్ డి.మాలవ్యా మరో రగుడు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి వాణిజ్యశాఖమంత్రి శ్రీ జతోపాధ్యాయ సమాధానమిస్తూ1950నేపాలుఒప్పందంక్రింద పౌరుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయంపై ద్విపక్ష చర్చలు జరిపే అవకాశం వుంటుందని అన్నారు

నిషేధంపై అధికార సమాచారం లేనందువల్ల సమస్యపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు అయితే నేపాల్ విధించినట్లు చెప్పబడుతున్న ఆంక్షలు 2 దేశాల మధ్యసౌహార్ద సంబంధాలు దెబ్బతినవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

బాట్మండులోని భారతీయ రాయబార కార్యాలయాన్ని నేపాల్ ఆర్థిక శాఖ ప్రకటన పూర్తి పాఠాన్ని పంపించవలసిందిగా కోరటం జరిగిందన్నారు.

నేపాల్ ప్రభుత్వం నిర్ణయం వెనుక చైనా పలుకుబడి వుందనే సభ్యుల ఆందోళనకు సమాధానమిస్తూ యీ సమస్యలో చైనా పలుకుబడిలేదని దాదాపు బలంగా ప్రభుత్వం చెప్పగలదని శ్రీ జతోపాధ్యాయ అన్నారు

ఎల్.ఐ.సి. ఏజంట్ల కమిషన్ పెంచేది లేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

జీవిత బీమాసంస్థ ఏజంట్ల కమిషన్ పెంచే ప్రతిపాదన లేదని ఆర్థిక శాఖ డిప్యూటి మంత్రి శ్రీమతి ఇందిరా రొహతగి నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

ఏజంట్ల వ్యాపార లావాదేవీలపట్టి వారికి కమిషన్ యివ్వబడుతున్నదని శ్రీ యస్. ఆర్ చౌదరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఎగుమతి, దిగుమతి బ్యాంకు

ఎగుమతుల అభివృద్ధికి ప్రస్తుతం వున్న బ్యాంకింగ్ సౌకర్యాలు విస్తరణతోపాటు ఎగుమతి, దిగుమతుల వ్యవహారాల బ్యాంకును ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి పి జతోపాధ్యాయ, నేడురాజ్యసభలో చెప్పారు

ప్రత్యేక తెలంగాణా కార్యాచరణ కమిటీ ఏర్పాటు జరగలేదు

శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 4

వరంగల్‌లో జరిగిన ప్రత్యేక తెలంగాణా సదస్సులో ప్రత్యేక తెలంగాణా కార్యాచరణ కమిటీ ఏర్పాటుకాలేదని తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ వి సత్యనారాయణ రెడ్డి నేడిక్కడ తెలిపారు

వరంగల్ సదస్సు తీర్మానం దృష్ట్యా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుటకు ప్రజాసమితి కార్యవర్గం సమావేశం పిలవబడిందని ఆయన తెలిపారు.

వేర్పాటు వాదంపట్ల నాయకర్ వైఖరి

కరుణానిధి ప్రకటన

మద్రాసు, డిసెంబరు 4

వేర్పాటు వాదంపై ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఇ వి రామస్వామి నాయకర్ వైఖరిలో వచ్చిన మార్పును తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అహ్వానించారు

తాను యిటీవల శ్రీ నాయకర్‌తో జరిపిన చర్చల్లో ఆయన వైఖరిలో మార్పువచ్చినట్లు తెలిసిందన్నారు సమాజంలో దళితవర్గాల బాగుకోసం రాజ్యాంగాన్ని సవరించని పక్షంలోనే తాను వేర్పాటును కోరుతానని శ్రీ రామస్వామి నాయకర్ అన్నారని శ్రీ కరుణానిధి చెప్పారు

మదురైలో వేర్పాటు వాదుల పదస్సును ఏర్పాటు చేయడానికి ప్రయత్నించిన 92 మందిని అరెస్టు చేశామని కరుణానిధి శాసన సభలో చెప్పారు.

కాల్పుల విరమణపై తిరిగి చర్చలు

కైరో, డిసెంబర్ 4

కాల్పుల విరమణపై ఈ జిప్టు ఇజ్రాయిల్ మధ్య చర్చలు రేపు ప్రారంభించాలని పశ్చిమాసియాలోని ఐ రా. స, దళాల కమాండర్ సూచించారనిఅల్ అహ్రాం పత్రిక నేడు తెలిపింది.

ఇస్లామాబాద్‌పై బెలూచి గవర్నర్ విమర్శ

దేశసమస్యల పరిష్కృతికి దోహదంచేసేఒప్పందాలు

భారత – సోవియట్ సంబంధాలపై ఢిల్లీసభలో డాంగే ప్రభృతుల వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి సోవియట్‌తో చేసుకున్న 15 సంవత్సరాల ఆర్థిక, వాణిజ్య ఒప్పందం దోహదం చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ యస్. ఎ డాంగే అన్నారు.

భారత్–సోవియట్ ఒప్పందానికి తోడ్పాటును ప్రకటించేందుకు విన్న, యిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ సోవియట్ యూనియన్ అందచేసిన సహాయాన్ని బుర్నింపుడుకను అధిగమించేందుకు ఉపయోగించుకోవటంలో ప్రజలు, ప్రభుత్వం కలిసి కృషి చేయాలని శ్రీ డాంగే అన్నారు.

పరైన ఆహార వంపిణీ, పనవరా విధానం లేనందువల్ల గోదుమలు, ఇతర ఆహార ధాన్యాల సమాజంలోని అవసరమైన వర్గాలకు అందే విధంగాచేసే బాధ్యత ప్రజలదేనని అన్నారు

సోవియట్ యూనియన్ అందచేస్తున్న 20 లక్షల టన్నుల గోదుమలను దొంగ వ్యాపారులు దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని హెచ్చరించారు

ఎటువంటిలు అంతంలేకుండా 15 సంవత్సరాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం అమలు పరచాలని ఆయన అన్నారు

కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ మాట్లాడుతూ సోవియట్‌తో చేసుకున్న ఒప్పందం ఎటువంటి పరతులు లేని ఒప్పందం అని, దేశ సర్వతోముఖ ఆర్థికాభివృద్ధికి విస్తృత ప్రయోజనాలతో చేసుకున్నదని అన్నారు

ప్రణాళికా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర మాట్లాడుతూ భారత్–సోవియట్ ఆర్థిక ఒప్పందం సమస్యల పరిష్కారానికి ఒక ఆయుధం వంటిదని అన్నారు.

సోవియట్‌తో ఒప్పందాలకు శ్రీ రంగా తోడ్పాటు

నిడుబ్రోలు, డిసెంబరు 4

సోవియట్ యూనియన్‌తో ఇటీవల భారతదేశం చేసుకున్న ఒప్పందాలను శ్రీ యన్. జి. రంగా బలపరిచారు.

శ్రీమతి గాంధీ నల్ల విశ్వాసం పుంచి, సోవియట్ నేక వల్ల దేశం రాజకీయ ఆంక్షలు లేకుండా భారతదేశాన్ని పుంలానే ప్రధాని ప్రయత్నాలను బలపరచాలని అన్నారు

"ప్రజాతంత్ర దేశాలు" దీక్షతప్పితో సహాయం చేయబంలేదని, పేర్కొంటూ దానితోపాటు 1965, 1971 సంక్షోభాలలో వల్చిమ దేశాలతో అనుభవాలను దృష్టిలో పుంచుకున్నప్పుడు సోవియట్ యూనియన్ ఒప్పందాలు చేసుకోవటాన్ని ఎలా వ్యతిరేకించగలమని శ్రీ రంగా అన్నారు

రెండుదేశాల ఆర్థిక సహకారాన్ని ముఖ్యమయిన రంగాలలో విస్తృతం చేసుకునేందుకు, బ్రహ్మాండమయిన విలాయ్, బొకారో ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తి రెట్టింపుకు సోవియట్‌తో చేసుకున్న ఒప్పందాలు దోహదం చేస్తాయని అన్నారు

స్వాతంత్ర్య సమర యోధుల పింఛన్ పథకం పరిధి

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

స్వాతంత్ర్య సమరయోధుల పింఛను పథకాన్ని విస్తృతం చేయడం సాధ్యపడదని నేడు లోక్‌సభలో హోంమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ తెలియ చేశారు.

శ్రీ వి శె చంద్రప్పన్ లేవనెత్తిన ఈ సమస్యపై జరగంటపేపు జరిగిన చర్చలో అయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటానికి కేరళలోని మోప్లా ఉద్యమం, తెలంగాణా ఉద్యమం, త్రివాన్‌కూర్ తిరుగుబాటు సహాయపడ్డాయనే కొత్తగా సాక్ష్యాధారాలు చూపించితే ప్రభుత్వం పరిశీలించడానికి సిద్ధంగా వుందని, ప్రభుత్వం తనకు కానుగా పేర్కొనిన సమాచారాన్నిబట్టి వాటివల్ల ప్రభుత్వానికి ఎటువంటి వ్యతిరేకత లేదని ఆయన అన్నారు

తంతి తపాలా ఉద్యోగుల వేతన నిరాకరణ సమ్మె

హైద్రాబాద్, డిసెంబరు 3

ఆంధ్రవర్కర్లు తంతితపాలా ఉద్యోగుల వేతన నిరాకరణ సమ్మె విజయవంతమైందని వర్కర్లు తంతి-తపాలా ఉద్యోగుల యూనియన్ల కార్యదర్శులు శ్రీయుతులు ఎ. మార్కండేయాయణ, యం జనార్దనరావు, హనుమంతరెడ్డి, వి సుబ్బారావు, అర్ యం యస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు

వేతన నిరాకరణ సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి తంతి తపాలా ఉద్యోగుల ఉద్యమంలోని తీవ్రవాదశక్తులు చేసిన ప్రయత్నాలను ఉద్యోగులు భగ్నంచేశారని తెలిపారు దాదాపు 80 శాతం పైగా ఉద్యోగులు సమ్మెలో పాల్గొని తమ నిరసనను ప్రకటించారని పేర్కొన్నారు. అక్కడక్కడ కొంతమంది అధికారులు ఉద్యోగులను బెదిరించి సమ్మెలో పాల్గొనకుండా చేయటానికి ప్రయత్నించారని, అయితే వారి ప్రయత్నాలను ఉద్యోగులు భగ్నంచేసి వేతనాలను తీసుకోవేదని పేర్కొన్నారు.

హరిజనయువకుడ్ని హింసించిన 8 మంది అరెస్టు

కాకినాడ, డిసెంబర్ 3

తూర్పు గోదావరిజిల్లా మోదుకూరు గ్రామంలో శ్రీ కొమరపు సుబ్బారావు అనే హరిజన యువకుడ్ని హింసించిన నేరానికి సంబంధించిన 8 మందిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు

యరమాటి బుల్లెబ్బాయి, ఎడ్లపల్లి సత్యనారాయణ, పండూరి రాజా, ముత్యాల శ్రీరాములు, యరమాటిసూర్యారావు, ఎడ్లపల్లి రామకృష్ణ, (అబ్బు), యరమాటి వెంకటరాజా, యరమాటి నాగభూషణంలను మండల పరిషత్ సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

ఘటన వివరాలు

ఘటనకు సంబంధించిన వివరాలను విశాలాంధ్ర విలేకరి ఇంకా ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

తూర్పుగోదావరిజిల్లా, అలమూరుతాలూకా "మోదుకూరు" గ్రామంలో భూ స్వామి యరమాటి సూర్యారావు (పెకకావు)ఇంటిలో కొమ్ము పోయిందని వారి పాలికాపు అయిన హరిజన యువకుడు శ్రీ కుమారపు సుబ్బారావును భూస్వామి, అతడి అనుచరులు గుణ్ణం చినవట్టాబి, చోడే వీరరాఘవులు (గ్రామ మున్సబు), యరమాటి వెంకట్రావు మొదలగువారు హరిజనపేటనుండి కుమారపు సుబ్బారావును బలవంతముగా లాగుకొని వచ్చి, వారి గొడ్లశాలతో సుబ్బారావు జబ్బలకు త్రాళ్ళుకట్టి దూలానికి వ్రేలాడదీశారు వారికి స్థానిక హరిజనుల మీదనున్న పాత కక్షలను పురస్కరించుకొని, కర్రలతో స్పృహతప్పేవరకు కొట్టి హరిజనపేటలో పెద్దలుగా వున్నవారిని కూడ యీతను చేయని నేరంలో వాడూ వున్నాడని చెప్పమని బాదించారు. నేను నేరం చేయలేదు. ఈ నేరం చేసినవారు ఎవరో నాకు తెలీదు" అని హరిజన యువకుడు చెప్పగా, భూ స్వాములకు కక్ష వున్నటువంటి హరిజనులు గంటి వీరాస్వామి, బత్తిన కాశీఅనువారుకూడ వున్నారని చెప్పమని నిర్బంధించారు చెప్పుటకు అలా అతడు నిరాకరించగా అతని కాళ్ళకింద బాటిలకు మండలుపెట్టి పరుగువరకు కాల్చి, పిదప పై బుద్ధిగా ఉన్నారని చెప్పించుకొని, ఆ యువకుడు హరిజనులను పిలిపించి, వారిని కూడా స్పృహతప్పేవరకు కర్రలతో బాది వదిలిపెట్టిపోయినారు ఈ దాష్టీకములో ఉన్న హరిజన యువకుడు సుబ్బారావును, తీవ్రగాయాలకు గురి అయిన గంటి వీరాస్వామి, బత్తిన కాశి అను వారిని నవంబరు 28 వ తేదిన మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మండపేట సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ బసవయ్య కేసు రిజిష్టరు చేసుకొని, దర్యాప్తు జరుపుతున్నారు.

జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వ సలహాదారు శ్రీ శర్మకి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి, రక్షణ మంత్రి జగజీవన్ రాంకు, పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు టెలిగ్రాముద్వారా తెలియచేసారు (వి.ని)

భూగర్భ జలాల సర్వే ఆవశ్యకత

హైదరాబాద్ డిసెంబర్ 3

దేశంలో నీటి కొరత నివారణకు గాను భూగర్భ జలవనరులున్న ప్రాంతాలను పెద్ద ఎత్తున సర్వే చేసి, మాప్‌లు తయారుచేయాలని జాతీయ జియోఫిజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా హరినారాయణ్ నేడిక్కడ అన్నారు

గ్రౌండ్‌వాటర్ జియోఫిజిక్స్‌లో రిఫ్రెషర్ కోర్సును ప్రారంభిస్తూ ఆయన పైవిషయం చెప్పారు

కమతుకాలకాలు, వరదలవల్ల జరిగే నష్టాన్ని పాక్షమైనంత మేరకు తగ్గించవలసిన అవసరత బాధ్యత శాస్త్రవేత్తలపైన ఉంది అని ఆయన అన్నారు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ కోర్సు ప్రారంభించబడిన సందర్భంగా కేంద్ర భూగర్భ జల వనరుల బోర్డు దక్షిణ ప్రాంతీయ డైరెక్టర్ డా॥ రాఘవరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి, డా॥ ఎల్. ఎస్ శివశంకరంలు మాట్లాడారు

ఇండ్ల స్థలాలు, గృహ నిర్మాణాల ప్రాజెక్టులు

కేంద్ర పథకంనుండి ఆంధ్రప్రదేశ్ ఆవంతైనా ప్రయోజనం పొందని స్థితి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం భూమిలేనివారికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలను వంపిణీచేసిన వివరాలను,మంజూరు చేయబడిన గృహనిర్మాణ ప్రాజెక్టులను, కేంద్రంనుండి అందజేసిన ఆర్థికసహాయాన్ని గురించి తెలియజేయవలసిందిగా కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు పి. శబ్దీశ్వరరెడ్డి, యం తన ముత్తు గృహ నిర్మాణాలాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఓమమహాజాను అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి గత నెల 28 న ఈ క్రింది సమాచారం అందచేశారు

ఈ పట్టికలో ఆంధ్రప్రదేశ్ లేక పోవడానికి కారణం, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సహాయం పొందడానికి తగు చర్యలు తీసుకోనందువల్లనేనని తెలుస్తోంది

కేంద్ర రంగ పథకం నుండి కేంద్ర పాలిత ప్రాంతాలకు యింతవరకు ఇటువంటి ప్రాజెక్టు ఏవీ మంజూరు కాలేదని మంత్రి చెప్పారు

వరుస నెంబరు	రాష్ట్రం	మంజూరైన ప్రాజెక్టుల సంఖ్య	ఇండ్ల స్థలాల సంఖ్య: అభివృద్ధికై మంజూరు చేయబడినవి	ఇండ్ల స్థలాల సంఖ్య: కేటాయింపు నిమిత్తం అభివృద్ధి చేయబడినవి	కేంద్ర ఆర్థిక సహాయం లక్షల రూపాయల్లో: మంజూరు అయినది	కేంద్ర ఆర్థిక సహాయం లక్షల రూపాయల్లో: విడుదలైంది
1	బీహార్	33	23,872	లేదు	45 82	11.45
2	గుజరాత్	85	1,62,676	3,434	306 58	70.65
3.	హర్యానా	1	53	లేదు	0 08	0 02
4.	హిమాచల్ ప్రదేశ్	5	430	లేదు	0 64	0 16
5.	కర్నాటక	109	1,72,597	14,295	289 38	59 84
6.	కేరళ	960	సంవత్సరాలలో 96 000	57,583	677 76	205 44
7.	మహారాష్ట్ర	33	1,08,992	7,322	164 56	41 14
8	ఒరిస్సా	2	3,349	లేదు	8 40	2 10
9	పంజాబు	3	12,082	లేదు	31 68	7 92
10.	రాజస్థాన్	20	8 142	ప్రోగ్రెస్ రిపోర్టులు రాలేదు	11 24	2 81
11	తమిళనాడు	36	33,692	లేదు	75 51	18 88
12	ఉత్తరప్రదేశ్	27	19 808	288	30 85	7 71
13	పశ్చిమ బెంగాల్	12	11,168	లేదు	19 39	4 85
	మొత్తం	1,882	6,52,828	81,900	1,61 189	438 97

నక్సలైట్ల రిట్‌కు హైకోర్టు అనుమతి

హైదరాబాదు, డిసెంబర్ 4

విచారణలేకుండా నాలుగు సంవత్సరాలు పైగా నిర్బంధించి ఉంచడాన్ని సవాలు చేస్తూ విశాఖపట్నం జైళ్లలోవున్న 8 మంది నక్సలైట్ ఖైదీలు వేసిన రిట్ పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టువున్న అనుమతించింది

ఈఖైదీలు శ్రీకాకుళంజిల్లాకు చెందిన వారు.

ఈపిటిషన్లు అర్హతపైనా ఈనెల 17 న విచారణను జరుపుతామని న్యాయమూర్తులు ప్రకటించారు.

సర్పంచ్‌గా కమ్యూనిస్టుఎన్నిక

మధిర, డిసెంబరు 3

అమ్మగూడెంజిల్లా మధిర తాలూకా మదుపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షునిగా గత నెల 30 న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పూడ్లి సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ మేజరు పంచాయతీలో గల 12 మంది సభ్యులకు గాను సమావేశానికి అనుగుణ హాజరయ్యారు. ఈఅనుగుణ శ్రీసాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మైనారిటీ వర్గం ఎన్నికలో పాల్గొనలేదు. ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు పంచాయతీ ఇన్‌స్పెక్టరు ప్రకటించారు

సిరియా రంగంలో ఇజ్రాయిల్ దాడులు

డమాస్కస్, డిసెంబరు 4

గోలాన్ పర్వత శ్రేణులకు ఉత్తర మధ్య రంగాలలో సిరియా స్థావరాలపై ఇజ్రాయిల్ నిన్న జరిపిన దాడిని సిరియా వైమానిక దళాలు తిప్పికొట్టాయి సిరియా సైనికులు, టాంకులు ఇజ్రాయిల్‌కువెంచిన వైమానిక శకటాలను, బుల్డోజర్‌ను ధ్వంసం చేశాయి, పోరాటంలో 15 మంది ఇజ్రాయిల్ సైనికులు గాయపడగలంగాని, మరణించడంగాని జరిగిందని సిరియా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఒక సిరియా సైనికుడు చనిపోయాడని, నలుగురికి గాయాలు తగిలాయని అయన చెప్పారు.

కాల్పుల విరమణరేఖ మధ్య రంగంలో సిరియా స్థావరాలపైకి ఇజ్రాయిల్ తన సాయుధ శకటాలను పడిపంపటానికి ప్రయత్నించడంతో ఈ పోరాటం ప్రారంభమైంది

మొన్న జరిగిన పోరాటంలో సిరియా సైనికులు ఇజ్రాయిల్ అయుధ గిడ్డంగిని, ఒక స్థావరాన్ని ధ్వంసం చేశారని సైనిక ప్రతినిధి తెలిపారు

కాల్పుల విరమణ రేఖ ఉత్తర రంగంలో సిరియా స్థావరాలపైకి ఇజ్రాయిల్ బుల్డోజర్ చొచ్చుక రావటంతో ఈరంగంలో యుద్ధం ప్రారంభమైందని తెలిపారు.

ఇజ్రాయిల్ బుల్డోజర్‌ను సిరియా టాంకులు ధ్వంసం చేశాయి

ఇజ్రాయిల్ ఆరోపణ

టెల్‌అవీవ్, డిసెంబరు 4

సిరియా, ఈజిప్టు సైనికులు ఆయా రంగాలలో ఇజ్రాయిల్ స్థావరాలపై కాల్పులు జరిపాయని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి నిన్న రాత్రి ఆరోపించారు.

గోలాన్ పర్వతశ్రేణులలో జరిగిన రెండు ఘటనలలో ఇద్దరు ఇజ్రాయిల్ సైనికులు మరణించారని చెప్పారు

సూయజ్ రంగంలో ఈజిప్టు సైనికులు మూడు ప్రాంతాలలో కాల్పులు జరిపారని ఆరోపించారు

తమిళనాడ్ విద్యార్థుల పోరాటానికితోడ్పాటు

వివిధ రాజకీయ పార్టీల, కేంద్ర ట్రేడ్ యూనియన్‌ల ప్రకటన

మద్రాసు, డిసెంబరు 4

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి రాజీనామాను డిమాండ్ చేస్తూ విద్యార్థులు జరుపుతున్న ఆందోళనకు ఎనిమిది రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెండు కేంద్ర ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు పూర్తి తోడ్పాటును ప్రకటించారు. విద్యార్థులడిమాండ్ పూర్తిగా న్యాయసమ్మతమైనదని వారు ప్రకటించారు.

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. రామయ్య ఈ సమావేశాన్నిఏర్పాటు చేశారు సమావేశానికి శ్రీ రామయ్య అధ్యక్షత వహించారు విద్యార్థుల ఉద్యమంనిల్లు కార్యదర్శులు శ్రీయుతులు ఎ మార్కండేయాయణ, యం జనార్దనరావు, హనుమంతరెడ్డి, వి సుబ్బారావు, అర్ యం యస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు

పోలీసులు నేటిరాత్రి అరెస్టు చేశారని నాలుగు పార్టీల విద్యార్థుల మండలి ప్రతినిధి తెలియ చేశారు

అరెస్టు చేయబడిన నాయకులందరినీ విడుదల చేయాలని నేటిరాత్రి సమావేశమైన మండలి డిమాండ్ చేసింది

బెంగుళూరులో కాలేజీల మూసివేత

బెంగుళూరు, డిసెంబరు 3

బెంగుళూరులోని కళాశాలలన్నిటినీ రేపటినుండి మూడురోజులపాటు మూసివేస్తున్నట్లు బెంగుళూరు విశ్వవిద్యాలయారికారుడు నేడు ప్రకటించారు

రాష్ట్ర మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ బసవలింగప్ప బుధవారపే విద్యార్థులకు, వ్యతిరేకించే విద్యార్థులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నందున ఈ చర్య తీసుకున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు చెప్పారు

కన్నడభాష పై మంత్రి కొన్ని వ్యాఖ్యలు చేయడంతో ఈ ఆందోళన ప్రారంభమైంది

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి విద్యార్థులు ప్రదర్శనలు జరపటానికి ప్రయత్నించారు ఈ సందర్భంగా పోలీసులు 89 మందిని అరెస్టు చేశారు హుబ్లీ, ధార్వాడ్, టుంకూరు తదితర పట్టణాలలో మంత్రికి వ్యతిరేకంగా, అనుకూలంగా ప్రదర్శనలు జరిగినట్లు వార్త లందాయి.

హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకలు

సింగపూర్, డిసెంబర్ 3

అమెరికా యుద్ధనౌక ఒరిస్కోనీ మరో మిసిలి డిస్ట్రాయర్‌లు హిందూ మహాసముద్రంలో ప్రవేశించటంతో హిందూ మహాసముద్రంలోఅమెరికా నౌకా బలంవిపరీతంగా పెరిగిపోయిందని సైనిక వర్గాలు తెల్పాయి

ఒరిస్కోని మరియు మరికొన్ని ఇలసంధి ద్వారా హిందూ మహాసముద్రంలో ప్రవేశించింది హిందూ మహాసముద్రంలో దీనితో రెండు విమాన వాహక నౌకలు, అనేక డిస్ట్రాయర్లు, యితర నౌకలు వున్నాయి

ఎర్రసముద్రం దక్షిణ ముఖద్వారం వద్ద ఒమాన్‌కు 320 కిలో మీటర్ల దూరంలో విమాన వాహకనౌక హాంకాన్, నాలుగు డిస్ట్రాయర్లు, మూడునౌక లంగరు వేసి వున్నాయి

విమాన వాహకనౌక దళంతో సంబంధం లేని మరికొన్నిడిస్ట్రాయర్లు కూడ వున్నాయి

నౌకల అన్‌లోడ్‌లో విశాఖపట్నం రేవు రికార్డు

విశాఖపట్నం, డిసెంబర్ 3

విశాఖపట్నం రేవులో నవంబరు నెలలో వగటున ప్రతి రెండు రోజులకొక నౌకను అన్‌లోడ్ చెయ్యటంలో రికార్డు సృష్టించ బడిందని రేవు అధికారులు ప్రకటించారు

నవంబరు నెలలో 11 లక్షల ఆహార ధాన్యాలను, ఎరువులను 16 నౌకలనుండి అన్‌లోడ్ చేయటం జరిగింది.

భారత ఆహార సంస్థకు చెందిన 4807 వ్యాగన్లు ప్రతి వారి నిముషాలకు ఒక వ్యాగన్ చొప్పున లోడ్ చేయబడ్డాయి

కాల్పుల్లో యిద్దరు ఉగ్రవాదుల మృతి

హైదరాబాదు, డిసెంబరు 4

వరంగల్ జిల్లాలోని గుంటేడు, నడికుడ అరణ్య ప్రాంతంలో యిద్దరు ఉగ్రవాదులను పోలీసులు మొన్న కాల్చిచంపారు

సమర్థనలో వీరిని కాల్చి చంపడం జరిగిందనీ, మరో ముగ్గురు ఉగ్రవాదులు తప్పించుకు పోయారనీ పోలీసులు అంటున్నారు

దళం నాయకుడు పల్లిదేవయ్య అనే రమేష్ గుండాల కొమరన్న అనే వీరన్న తప్పించుకున్న వారిలో వున్నారు.

కమ్యూనిస్టు పార్టీకి బ్యాంకు సిబ్బందిచే రు. 2500 నిధి

హైద్రాబాద్‌లో

హైదరాబాద్, డిసెంబరు 4

భారత కమ్యూనిస్టుపార్టీ రు 25 లక్షల నిధికై ఇచ్చిన పిలుపు నందుకుని 800మంది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ తమ సహకార పరపతి సంఘం నుండి అభించిన డివిడెండ్లను నిధికి అందజేశారు

సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ సుందరరావు నవంబరు 15 వ తేదీన జరిగిన వరపతి సంఘం జనరల్‌బాడీ సమావేశంలో మొదటిదఫాగా నిధి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమ్‌లోక్‌రాంకు రు 2500 చెక్కును అందచేశారు ఆ తరువాత మొత్తం విరాళం రు 4200 లుగా ప్రకటించారు

పార్టీ తరపున శ్రీ అమ్‌లోక్‌రాం చెక్కును స్వీకరిస్తూ సంపటితమైన ట్రేడ్‌యూనియన్లు, ముఖ్యంగా దేశంలో ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేయడంలో బ్యాంకు ఉద్యోగుల పాత్రను వివరించారు

జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాలను బ్యాంకు ఉద్యోగులు తెలుసుకొని వ్రజా పోరాటాల్లో పాల్గొనాలని కోరారు.

హైద్రాబాద్, డిసెంబరు 3

ఎన్నికలకంటే జనవరి 14, 20 తేదీలలో జరుగనున్న అఖిలభారత విద్యార్థి, యువజన సమాఖ్య మహాసభల సందర్భంగా రెండు సంఘాల అఖిలభారత నాయకులు మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు

పర్యటనలో అఖిలభారత యువజన సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్ సుధాకరరెడ్డి, వి కె శుంద్రవ్సన్ అఖిలభారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రంజిత్‌గుహలు పాల్గొంటారు

ఆ పర్యటన వివరాలను ఆంధ్రప్రదేశ్ యువజన విద్యార్థిసమాఖ్యల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎ పుల్లారెడ్డి, శ్రీ అజీజ్ పాషాలు తెలియజేస్తున్నారు

శ్రీ సుధాకరరెడ్డి పర్యటన కార్యక్రమం

డిసెంబరు 7 న హైదరాబాద్, డిసెంబరు 11 న నల్లగొండ, 12 న వరంగల్ 13 న ఖమ్మం 14 న గుంటూరు, 15 న ఒంగోలు, 16 న నెల్లూరు, 17 న కడప, 18 న గుంతకల్లు 19 న విజయవాడ

శ్రీ చంద్రప్పన్ పర్యటన కార్యక్రమం

15 న విశాఖపట్టణం, 16 న విజయవాడ, 17 న ఏలూరు, రాజమండ్రి

శ్రీ రంజిత్ గుహ పర్యటన కార్యక్రమం,

డిసెంబర్ 12 ఖమ్మం, ఆ తర్వాత 16 న తేదీ వరకూ శ్రీ సుధాకరరెడ్డితో పాటు పర్యటిస్తారు

రాష్ట్ర విద్యార్థి యువజన నాయకులు శ్రీయుతులు పుల్లారెడ్డి, అజీజ్‌పాషా, నాగేశ్వరరావు, వర్మలు కూడా ఈ పర్యటన కార్యక్రమంలో పాల్గొంటారు.

సమందాల వినియోగంపై న్యాయసూత్రాలు

వాల్థిమ్ విజ్ఞప్తి

బి రామ డిసెంబరు 4

ప్రపంచ మహాసముద్రాల వినియోగానికి సంబంధించిన న్యాయసూత్రాలను రూపొందించడవల్లయితేఅంతర్జాతీయఉద్రిక్తతలు పెరిగే అవకాశం వున్నదని బి రామ ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్థీమ్ నిన్న హెచ్చరించారు

సముద్రాలకు సంబంధించిన ఐక్యరాజ్య సమితి న్యాయశాస్త్ర మహాసభను వాల్థిమ్ ప్రారంభించారు

ఒప్పందానికి రానట్లయితే దేశాలమధ్య వివాదాలు తలెత్తేందుకు అవకాశాలు పెరుగుతాయని అన్నారు

సాంకేతిక పరిజ్ఞానం త్వరితగతిని అభివృద్ధి చెందటంతోపాటు మానవజాతి అవసరాలు పెరగటంవల్ల ఏర్పడ్డ సమస్యలే మహాసభ ముందున్న సమస్యలని అన్నారు

ఈ అవసరాలను తీర్చుకునేందుకు సముద్రాలు, మహా సముద్రాల వనరులకు అత్యధిక ప్రాధాన్యత వుంటుందని అన్నారు సముద్ర వనరులకు కూడ ఒక పరిమితి వుంటుందని, అని అవధిమీర మలుగనవి భావించటం ప్రమాదకరమని చెప్పారు

ప్రతిపక్ష సభ్యుల తీర్మానాలకు లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ప్రస్తుతం లోక్‌సభముందున్న "పరిశ్రమ అభివృద్ధి, క్రమబద్ధం" బిల్లును వాయిదా వేయాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు యిచ్చిన ప్రతిపాదించిన తీర్మానాలను లోక్‌సభ నేడు తిరస్కరించింది

సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ మధులిమాయే ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు బిల్లు నిబంధనలు అంగీకరించి ఆమోదించిన అభిప్రాయాలు తెలుసుకొనే దాకా వాయిదా వేయాలని ఆయన అన్నారు. ఆయన తీర్మానాన్ని సభ 88-16 ఓట్లతో తిరస్కరించింది

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ యస్. యమ్ బెనర్జీ మరో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రధాన మంత్రిని సభ్యులు కలుసుకొనే అవకాశం అభించేదాకా బిల్లును వాయిదా వేయాలని అన్నారు ఈ తీర్మానాన్ని కూడా సభ త్రోసిపుచ్చింది.

అధికారుల జాప్యంపై కులకర్ణి విమర్శ

నూలుదారంపై సుప్రీంకోర్టు తీర్పును పరిశ్రమకు తెలియజేయటంలో అధికారుల జాప్యంవల్ల మిల్లు యజమానులు పెద్దఎత్తున లాభాలార్జించారని కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ జి. కులకర్ణి నేడు రాజ్యసభలో విమర్శించారు

అధికారుల జాప్యంవల్ల మిల్లు యజమానులు తమవద్దగల నిల్వలను దాచివేసి, అక్రమంగా లాభాలార్జించారని అన్నారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అయన డిమాండుచేశారు

ఈవిషయాన్ని పరిశీలించగలనని వాణిజ్య శాఖమంత్రి శ్రీ డి. పి. చట్టోపాధ్యాయహామీ యిచ్చారు

రైలు ప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

నష్టపరిహారం క్రితం సంవత్సరం రు 14 కోట్లు వుండగా, ఈ సంవత్సరం రు 40 లక్షలకు తగ్గించబడిందని రైల్వేమంత్రి శ్రీ మిశ్రా నేడు లోక్‌సభలో తెలిపారు

అనందన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రయాణీకుల సౌకర్యాలలో జరిగిన అభివృద్ధిని వివరించారు

9 రైల్వే మండలాల్లోని 8 మండలాల్లో రైళ్ళు 50 శాతం వరకు నిర్ణీత సమయాల్లో నడుస్తున్నాయని రైళ్ళు అలస్యంగా నడవడానికి కార్మిక సంబంధాల అస్థిరత పరిస్థితి, ఆకస్మిక సమ్మెలు ప్రధాన కారణమని ఆయన అన్నారు

రైల్వేల్లో హిందీని హడావుడిగా ప్రవేశపెట్టాలనే సూచనను ఆయన తిరస్కరించారు అల్లాంటి చర్య సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులను కలగ జేస్తాయని అన్నారు

వివిధ మండలాల్లో రైల్వేస్టేషన్ల పేర్లను ప్రాంతీయ భాషల్లో వ్రాయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు.

కావలెను

మా భవాని కార్పెట్లు బిడ్ షీట్లకు కమీషన్ పద్ధతిని ఆంధ్రప్రదేశ్‌లో అర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను,

ఈ క్రింది వారికి వ్రాయండి

ASWANI TEXTILES
Carpet Manufacturers
BHAVANI 638301(Tamilnadu)

Raka PENS & BALL PENS
MANUFACTURED BY
ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10
REQUIRED STOCKISTS IN EVERRY CITY

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఒళ్ళ బాధలకు విరుగుడుగా దప్పక ప్రయోగించండి
జలుబుకు, చెవిపోటుకు, కండరాల నొప్పి, వెణుకులు, కీళ్ళనొప్పి—దప్పక తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నప్పుడు అమృతాంజనం రాయండి. క్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదేవిధంగా పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకు లభించే చిన్న డబ్బాలలోనూ మీకు దొరుకుత

కాలేజీలో సీటు దొరకలేదా? విచారించాల్సిన పని లేదు

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు (ఎ. పి.) వారి స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సులలో చేరండి

ఈ స్కూలు ఆంధ్రా యూనివర్శిటీ సిలబస్‌నూ, పాఠ్యాంశాలను కలిగి వుంది. అవే పరీక్షలను నిర్వహిస్తుంది రెగ్యులర్ విద్యార్థులకు మాదిరిగానే వీరికి ఆంధ్రా యూనివర్శిటీ డిగ్రీలు యివ్వబడుతాయి

రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు, (ఎ పి) వారికి గరిష్ట జరిమానా రు. 30 తో ఎగ్జంప్షన్ ఫీజు చెల్లించే చివరితేది 1973 డిసెంబరు 15 వ తేదీ

బి ఎ లేదా బి కాం (ఇంగ్లీషు మీడియంలో) మీరు చేర దలచుకుంటే, అందులో చేరటానికి అర్హతగల ఏ యు సి, లేదా హెచ్ & యం ఏ యస్ యల్ సి లేదా బోర్డుగాని సీనియర్ కేంబ్రిడ్జిగాని నిర్వహించిన ఇంటర్మీడియెట్ పరీక్షల్లోలేదా వీరికి సమానమైనదిగా ఆంధ్రా యూనివర్శిటీచే గుర్తింపబడ్డ ఇతర ఎక్కిళ్లో ఉత్తీర్ణులు కావాలి

మీరు రెండు సంవత్సరాల ప్రీ – యూనివర్శిటీ (ఇంగ్లీషు లేదా తెలుగు మీడియం) చదువవలసుంటే, మీరు మెట్రిక్యులేషన్ (ఓ ఆర్ లేదా యస్ యస్) లేదా యస్ యస్ యల్ సి లేదా యస్ యస్ సి లేదా హెచ్ యస్ సి లేదా దానికి సమానమైనదిగా ఆంధ్ర యూనివర్శిటీ గుర్తించిన ఏ పరీక్షలోనైనా ఉత్తీర్ణులు కావాలి

1973 డిసెంబరు 12 వ తేదీకి ముందుగా మనియార్డరు ద్వారా మాత్రమే ఐదు రూపాయలు డైరెక్టర్, స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సెస్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు – విశాఖపట్నము – 3 (ఎ పి) వారికి పంపి ప్రాస్పెక్టస్, సిలబస్, దరఖాస్తు పాఠాలను పొందవచ్చు మనియార్డరు కూపనుపై మీరు చదువవలసుకున్న కోర్సును స్పష్టంగా పేర్కొనండి (ఏ యు సి లేదా బి ఎ లేదా బి కాం ఏది చదువవలసుకున్నది)

ప్రొఫెసర్ కె. వి. శివయ్య,
డైరెక్టరు

వేలము నోటీసు

ఇందు మూలముగా తెలియజేయడమేమనగా ఒక పిల్లిస్ పాత జీపు A P Q 557 నంద్యాల పెమెన్ బ్యాంకు ఆవరణములో 25-12-1973 తేది ఉదయం 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును వేలమునందు పాల్గొనదలచిన వారు వేలము ప్రారంభించకమునుపే రూ 500/– ధరావతు చెల్లించవలయును వేలమునందు గెలుపొందని వారికి వదలు పైకము వేలము ముగిసిన వెంటనే వారకు ఇవ్వబడును.

వేలములో గెలుపొందినవారు పూర్తి పైకము వెంటనే చెల్లించి జీపును తీసికొనిపోవలయును ఆ కారణము తెలుపకయే వేలము నిలిపివేయబడుగాని మరియొక తేదీకి మార్చుటకు గాని లైసెన్సారు ఆఫీసరు గారికి పూర్తి హక్కులుగలవు ఇతర వివరములు కోరువారు ఈ దిగువ తనబరచిన అడ్రసు నందు పొందగలరు

కె. రామారావు,
Livestock Officer,
I/c Key Villages
25/34 Sanjeevanagar
NANDYAL

అందమయిన అచ్చు పనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
విజయవాడ – 4
ఫోన్: 75302

బోనస్ చట్టం, గ్రాట్యుటీ స్కీము అమలుపర్చాలి

శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ మహాసభ డిమాండ్

శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబరు 2

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికులకు బోనస్ చట్టం, గ్రాట్యుటీ స్కీము అమలుపరచాలని సి ఐ టి యు కార్మికు లందరికీ యిన్సూరెన్సు, ప్రాజెక్టు ఎసిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబాలకు, అంగవైకల్యం పొందిన వారికి నష్టపరిహారం యిన్సూరెన్సు డిమాండ్ చేస్తూ ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ 6 వ మహాసభ తీర్మానించింది

నవంబరు 2న శ్రీ జోళ్యభట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన యూనియన్ మహాసభకు ప్రాజెక్టులోని వివిధ డివిజన్లకు చెందిన వందలాది కార్మికులు హాజరయ్యారు

ముందుగా అలెండీ, నెహ్రూ, పట్టాభి, జహీర్, మాలెంపాటి భాస్కరరావు, బూరాడ శ్రీరామయ్య, గణాదాస్యుల మృతికి మహాసభ ప్రగాఢ సంతాపం ప్రకటించింది ప్రాజెక్టు నిర్మాణంలో మృతి చెందిన, యిటీవల లారీ ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు పామర్తి తెలియజేసింది.

తొలుత శ్రీ జోళ్యభట్ల ప్రసంగిస్తూ మహోజ్వలమైన చరిత్రగల యూనియన్ అనేక పోరాటాలు సాగించి విజయాలు సాధించింది అభినందించారు పెట్టుబడిదారీవిధానాన్ని పట్టుకొని వేలాడుతున్న యీ ప్రభుత్వం మెడవంచి, జాతీయ పోలీసు వ్యవస్థ స్థాపనకు కార్మికవర్గం ముందుండి పోరాడాలని అన్నారు

తర్వాత శ్రీయుతులు పై స్వామిరెడ్డి, ఎస్ రామచంద్రారెడ్డి లక్ష్మీపతి సందేశాలిచ్చారు

అనంతరం యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

నూతన కార్యవర్గం

శ్రీ జోళ్యభట్ల సత్యనారాయణ అధ్యక్షులుగా, శ్రీయుతులు ఎస్, రామచంద్రారెడ్డి పూల సుబ్బయ్య, మరొకరు ఉపాధ్యక్షులుగా శ్రీ డి వి ఎస్ ఎస్ రాజు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ వి మురళీధర్ శ్రీ చంద్రమౌళీశ్వరరెడ్డి శ్రీ స్వామిరెడ్డి సహాయ కార్యదర్శులుగా మరొకరిని కోశాధికారిగా, మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

శ్రీ చిరంజీవిరాజు, మరో 5 గురిపై హత్యానేరం ఆరోపించి కోర్టులో కేసు పెట్టినందుకు గర్హిస్తూ వెంటనే ఆ కేసును ఎత్తివేయాలని కోరుతూ, ప్రాజెక్టులోని కార్మికులందరికీ సరుగా ప్రభుత్వపెన్షనుకు కూడా పెట్టి ఆహారధాన్యాలు అందించాలని, ఎస్. ఎం ఆర్. కార్మికులకు రావలసిన కడుపు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ తీర్మానాలు చేశారు

గతంలో యూనియన్ కార్యకలాపాలలో ఎంతో దాక్షిణ్యతతో కృషిచేసిన శ్రీయుతులు పూల సుబ్బయ్య, ఆర్ చెంచయ్యలకు మహాసభ కృతజ్ఞతలు తెలిపింది.

భాస్కరన్ పిళ్ళై రామిరెడ్డిల వర్ధంతి సభ

శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబరు 2

గత నెలలో స్వర్గస్థులైన శ్రీశైలం ప్రాజెక్టులో కార్మిక నాయకులు భాస్కరన్ పిళ్ళై, రామిరెడ్డిల మూడవ వర్ధంతిసభ ఇక్కడి బస్ స్టాండ్‌వద్ద ఎ ఐ టి యు సి నాయకులు శ్రీ జోళ్యభట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది

సభలో శ్రీయుతులు పై స్వామిరెడ్డి, గోవిందరాజులు, వి మురళీధర్ ఆ ప్రసంగించారు

కార్మికుల సమస్యలను తీసుకొని భాస్కరన్ పిళ్ళై, రామిరెడ్డిలు పోరాడిన పద్ధతులను సంస్మరిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాలను గురించి వక్తలు వివరించారు

1970లో శ్రీశైలం ప్రాజెక్టులో జరిగిన రిట్రెంచిమెంటు విధానానికి వ్యతిరేకంగా నిరాహారదీక్ష చేసి భాస్కరన్ పిళ్ళై, రామిరెడ్డిలు అసువులు అర్పించిన విషయం పాఠకులకు విదితమే

సభలు – సమావేశాలు

గుంటూరుజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ, ప్రత్యేకాహ్వాని తుల సమావేశం గుంటూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఈ నెల 7 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ఎంప అధ్యక్షులు శ్రీ దోసా సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి శేషయ్య, కార్యాచరణ సమితి చీఫ్ కన్వీనర్ శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు హాజరవుతారు

* * * *

పశ్చిమ గోదావరి జిల్లా మహిళా సదస్సు ఈ నెల 9 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులో జరుగుతుంది

* * *

ఆంధ్రప్రదేశ్ రాడికల్ హ్యూమనిస్టు ప్రథమ మహాసభ యీ నెల 9 వ విజయవాడలో వి వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో జరుగుతుంది.

* * *

వరంగల్ జిల్లా రైతుసంఘ సమావేశం ఈ నెల ఏడవ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు వరంగల్‌లో జరుగుతుంది

నెల్లూరు జిల్లాలో ఆహార కమిటీలు

గూడూరు, డిసెంబరు 1

నెల్లూరుజిల్లా 9 తాలూకాలలో 9 ఆహార కమిటీలను జిల్లా కలెక్టరు ఏర్పాటు చేశారు ప్రతి తాలూకాలో అధికారులు, అనధికారులతో కమిటీలు ఏర్పడ్డాయి కమ్యూనిస్టు సభ్యులు పై కమిటీలలో సూళ్ళూరుపేట తాలూకాలో శ్రీ కె కోదండరామిరెడ్డి వెంకటగిరి తాలూకాలో శ్రీ వి సి రామనాథం గూడూరు తాలూకాలో శ్రీ పి సుబ్బయ్య, నెల్లూరు తాలూకాలో శ్రీ టి ఎ పద్మనాభయ్య, ఆత్మకూరు తాలూకాలో శ్రీ యం శంకరయ్య, కోవూరు తాలూకాలో శ్రీ జక్కా శంకరయ్య కావలి, తాలూకాలో శ్రీ పి వి సుబ్బారావు వున్నారు

కార్పి వ్యవసాయ కార్మికుల విజయం

మానుకోట, నవంబరు 29

వరంగల్ జిల్లా, మానుకోట తాలూకా కార్పి గ్రామ వ్యవసాయ కార్మికులు మూడురోజులు సమ్మెచేసి వరికోత కూలీరేట్లను పెంచుకున్నారు

భూస్వాములు పోటీ కూలీలను దించి రెచ్చగొట్టబలానికి ప్రయత్నించారు కాని వ్యవసాయ కార్మికులు ప్రతిఘటనతో భూస్వాములు రాజీకి రాకతప్పలేదు

ఇప్పుడు పెట్టపొలం కొరకు ఎకరానికి మూడు కుండల మూడు మానికలు, ఒందురు పొలానికి నాలుగు కుండలు కోత కూలి యివ్వవలానికి అంగీకరించారు గతంలో ఎకరానికి మూడు కుండలు ధాన్యంమాత్రమే యిచ్చేవారు

ఈ ఉద్యమానికి శ్రీయుతులు కొంతం పుల్లయ్య, చంద్రయ్య, వెంకటయ్య, నీలం నారాయణ, కొమురు పల్లు, గంగరబోయిన భద్రయ్య, తిరువతయ్య తదితరులు నాయకత్వం వహించారు.

ఆర్.టి.సి. ఉద్యోగుల నిరసన దినం

హైదరాబాద్, డిసెంబరు 3

ధరలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా ఆదనపు కరువుభత్యం యిచ్చే విషయమై నిర్ణయం చేయకపోయిన రాష్ట్ర ప్రభుత్వ, ఆర్ టి సి మేనేజ్‌మెంట్ల వైఖరికి తీవ్ర అసమ్మతిని తెలియచేస్తూ డిసెంబరు 6 వ తేదీన ఆర్ టి సి. ఉద్యోగులు రాష్ట్ర మంతటా నిరసన దినాన్ని పాటిస్తారు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనతో సమన్వయంగా పోరాటం జరిపేందుకు ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటేరియట్ యీ నిర్ణయాన్ని చేసింది

ఆందోళన కొనసాగింపులో భాగంగా డిసెంబర్ 17 న ధర్నాలు జరపవలసిందిగా ఉద్యోగులను సెక్రటేరియట్ కోరింది

వించిపేట రైల్వే కార్మికుల సమావేశం

విజయవాడ, డిసెంబరు 2

వించిపేట ప్రాంతంలో నివసించే రైల్వే కార్మికుల సమావేశం యిటీవల జరిగింది

దక్షిణ మధ్యరైల్వే వర్కర్సు యూనియన్ విజయవాడశాఖ కార్యదర్శి శ్రీ దేశింగు రాజు, రైల్వే కార్మికుల సమస్యలు వివరించి యూనియన్‌లో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ యస్ కొటయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు రైల్వే కార్మిక ఉద్యమం గూర్చి శ్రీ కర్ర ఎవరిందాడు శ్రీ యస్. కనకయ్య ఆహ్వానం పలికారు

సాంఘిక
ప్రయోజనంగల చిత్రం
చూడండి!
"వింతకథ"

తప్పక చూడండి!
ఇదిలోకం

విజయవాడ	....	వెంకటేశ్వర (A C)
విశాఖపట్టణం	....	జ్యోతి
గుంటూరు	....	శ్రీ విజయలక్ష్మి

అన్నిహృదయాలను ఆకర్షించిన ...
పసిహృదయాలు
దర్శకత్వం యండమూరి వీరేంద్రనాథ్
సినిమా

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
డాక్టరుబాబు
అభిప్రాయ వేదిక
మూకీ ఎక్స్‌పెరిమెంట్!
పార్టీలో నాగేష్ ట్విస్ట్ తర్వాత
జయలలిత-నాగేష్‌ల సంభాషణ
పెదాలు కదలకుండా యాక్షన్‌తో
చిత్రించారు వారి మనసులోని
దాటల్ని బ్యాక్‌గ్రౌండ్ డైలాగ్స్‌ద్వారా
చెప్పించారు ఈ క్రొత్త తరహా
ప్రయోగం సరదాగా వుంది!
శ్రీ అగస్టిన్ (ప్రచ ఉద్యోగి)
రంగుల హరివిల్లు!

నటి జయంతి దలకూ
హాస్యానికీ నటించిన
నాప్రేమ చిత్రం!
తప్పక చూడండి!
నటి జయంతి
నాప్రేమ
నాకింత బ్రతుకునిచ్చిన
నిన్ను చంపుకుంటానా మామయ్యా!
సెంట్రల్ ప్రొడక్షన్స్
మరపురాని మనిషి
దర్శకత్వం తాతినేని రామారావు

ప్రేమ
ఉన్నచోటే....
పగ వుంటుంది!
ఆ పగ సెగలై
పుట్టి రగిల్లితే...
ఆ జీవితం
ఏమవుతుంది?
డిసెంబర్ 14 ఉదయం ఆటతో విడుదల!
సౌందర్య ప్రొడక్షన్స్
మనువు-మనసు
కథ క్రాంతి కుమార్ దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి
నిర్మాత పి. త్రినాథరావు

జంగల్ మే మంగల్
నవరసభరిత రాజేంద్రబాబుగారి
అందించిన మరో కనికరోదభరిత చిత్రం!
రాధా సలూజా – కిరణ్‌కుమార్
హెలెన్ – సత్యనారాయణ – జయశ్రీ టి –
బి ఎస్ జోహార్ & మహమూద్ నటించిన
కిరణ్ ప్రొడక్షన్స్
ఆజ్ కి తాజా ఖబర్
(ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం శంకర్ జైకిషన్ – పెట్టిటెండర్
నిర్మాత జయశ్రీ టి
ఆంధ్రలోని తొలి ముఖ్యమంత్రి కుమార్తెకథ
డిసెంబర్ 7 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

నేడే చూడండి!
శ్రావ్యమైన సంగీత లహరిలో తేలియాడే
యువతరపు శృంగారం
బప్పీసోని ప్రొడక్షన్స్
జీత్ కె ఉస్‌పార్
(ఈస్ట్‌మన్ కలర్)
ధర్మేంద్ర, మిథున్ చక్రవర్తి, ప్రేంచోప్రా, శత్రుఘ్నసిన్హా, జూనియర్ మెహమూద్ మొదలగు, ప్రాణ్ (Special Appearence)
నిర్మాత, దర్శకుడు: బప్పీసోని
సంగీతం: R D బర్మన్
రాజశ్రీ రిలీజ్

మధుబిస్కెట్స్
వరోపకారి
దర్శకత్వం VR సోహిలి
వ్రాయటం శ్రీనివాసరావు పాత్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ

కృష్ణా-గోదావరి మురుగుకాల్వల మరమ్మత్తు పథకము

టెండరు నోటీసు నెం. 8/73-74

నెం 2762/యం తేది 24—11—73

వేరువేరుగా సీలువేసిన టెండర్లు తమ దిగువ సూచించిన పనులను చేయుటకు సరియైన తరగతి యందు రిజిస్టరు కాబడిన కాంట్రాక్టరుల నుండి సూపరింటెండింగు ఇంజనీరు ప్రధానపనులశాఖ, స్పెషల్ డ్రైయినేజి సర్కిలు, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా వారి కార్యాలయములో ది 31—12—73 తేదీ మధ్యాహ్నము 3-30 గంటల వరకు తీసుకొనబడును

టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 4-00 గంటలకు పదరు టెండరుదార్లుగాని వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

పనుల నెం.	పని వివరము	పరదు ధరావతు సొమ్ము తులాము లేక బ్యాంకు డిమాండు డ్రాఫ్టు రూ	బ్యాంకు గ్యారంటీ రూ	కాంట్రాక్టు పారము	పని పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు ధర అమ్మకపు మన్నుతో సహా తిరిగి యివ్వబడనిది రూ
1	2	3	4	5	6	7
1.	నక్కల ముదుగుకాల్వ 8 మీ 16-00 నుండి 8 మీ 22 20 వరకు మరమ్మతు చేయుట వ గో జిల్లా	1575/-	1050/-	యల్ యస్.	4 నెలలు	20—60
2.	డిటో 8 మీ 22 20 నుండి 8 మీ 25-00 వరకు	1230/-	820/-	డిటో	4 నెలలు	20—60
3.	డిటో 8. మీ 25-00 నుండి 8 మీ 28-80 వరకు	1890/-	1260/	డిటో	4 నెలలు	20—60
4.	డిటో 8 మీ 28 80 నుండి 8. మీ 30-40 వరకు	1530/-	1020/-	డిటో	4 నెలలు	20—60
5.	డిటో 8 మీ 30-40 నుండి 8. మీ 31-80 వరకు	1830/-	1220/-	డిటో	4 నెలలు	20—60
6.	డిటో 8 మీ 31 80 నుండి 8 మీ 32-80 వరకు	1140/-	760/-	డిటో	4 నెలలు	20—60
7.	డిటో 8 మీ 32-80 నుండి 8 మీ 33 80 వరకు	1140/-	760/	డిటో	4 నెలలు	20—60
8.	డిటో 8 మీ 33-80 నుండి 8 మీ 35-80 వరకు	2010/-	1340/-	డిటో	4 నెలలు	20—60
9.	లోయేరు మురుగు కాల్వ 8 మీ 0 00 నుండి 8 మీ 6 10 వరకు మరమ్మత్తు చేయుట వ గో జిల్లా	1200/-	800/-	డిటో	4 నెలలు	20—60

1. టెండర్లు సీలువేసిన కవర్లలోనుంచి కాంట్రాక్టరు పేరు పని వివరము కవరుపై వ్రాసి సూపరింటెండింగు ఇంజనీరు ప్రధానపనులశాఖ, స్పెషల్ డ్రైయినేజి సర్కిలు, ఏలూరు పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ అను చిరునామాకు పంపవలయును
2. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరుతేదీ 19—12—73
3. టెండరు షెడ్యూలు ఖరీదు ట్రెజరీ పి, డబ్ల్యు. III అకౌంట్ రెమిటెన్సెస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రధానపనుల శాఖ డ్రైయినేజ్ డివిజన్ నెం. 2, భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా వారి ఖాతాకు టెండరు పారముల ఖరీదు కొరకు జమకట్టి టెండరు పారముల కొరకు పంపు దరఖాస్తులకు యీ చలానా రశీదు జతపర్చవలెను
4. టెండరు షెడ్యూలు, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రధానపనులశాఖ, స్పెషల్ డ్రైయినేజి సర్కిలు, ఏలూరు వారి కార్యాలయములో 22—12—73 తేదీనుండి 27—12—73 వ తేదీవరకు ఆఫీసు పనిచేయు వేళలలో వ్యయముగా పొందవచ్చును
5. పరదు సూపరింటెండింగు ఇంజనీరు వారు ఎట్టి కారణము చూపకయే ఏ టెండరు నైనను, లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు హక్కు గలిగి యున్నారు

(సం) కె. జగన్నాథరావు
సూపరింటెండింగు ఇంజనీరు
స్పెషల్ డ్రైయినేజి సర్కిలు, ఏలూరు

విశాఖాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామబ్రహ్మం, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004R. No-1138/57